**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 257 | సోమవారం, అక్టోబరు 30, 2023 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


## కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే టికెట్‌కు 5 కోట్లు: మంత్రి హరీష్



జనగాం, అక్టోబర్ 20 : తెలంగాణలో కాంగ్రెస్ ద్రోహుల చేతిలోకి వెళ్ళిందని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. అవినీతిపరుల పార్టీగా మారిందని విమర్శించారు. సొంత నియోజక వర్గాల్లో గెలవలేని కాంగ్రెస్ నేతలు తమపై పోటీ చేస్తారట అని ఎద్దేవా చేశారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మంత్రులు హరీష్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇంటికి వెళ్ళి బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరితో సయోధ్య కుదిర్చారు. ఇద్దరితో కలిసి సమావేశానికి హాజరైన హరీష్ రావు.. ఓటుకు నోటు కేసులో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు.

## వచ్చే ఎన్నికలల్లో బిజెపి, కాంగ్రెస్ కనుమరుగు

### సంక్షేమాన్ని అడ్డుకోవాలని చూస్తే మీరే అంతమవుతారు : మంత్రి సత్యవతి రాథోడ్



మహబూబాబాద్,అక్టోబర్29 : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు కనుమరుగవడం ఖాయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రైదుబంధు నిలిపివే యాలని, సంక్షేమ పథకాలు ఆపాలంటూ ఎన్నికల సంఘా నికి కాంగ్రెస లేఖ రాయడంపై అన్నదాతలు, ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని విమర్శించారు. గిరిజనులను అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు.

## జగన్ పోతనే రాష్ట్రానికి పీడ విరగడ : నారా లోకేశ



అమరావతి,అక్టోబర్29: సైకో జగన్ పోతేనే ఏపీకి పట్టిన పీడ విరగడవుతుందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం నాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ "జగన్‌రెడ్డి తన అవినీతి దందాలకు అడ్డొస్తున్నారని సొంత బాబాయ్‌ని చంపితే, ఆయన సైకో ఫ్యాన్స్ హారన్ కొట్టారని ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేశారు. కావలిలో రోడ్డుకి అడ్డంగా ఉన్న బైక్ తీయాలని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బీఆర్ సింగ్ హారన్ కొట్టడమే నేరమైంది. నడిరోడ్డుపై పట్టపగలు వైసీపీ నేతలు గూండాల కంటే ఘోరంగా ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి చేశారు. ఆంధ్రప్రదేశ్ సైకో జగన్ ఫ్యాక్షన్ ప్రదేశ్‌గా మారిపోయింది. సైకో జగన్ పోతేనే, ఇలాంటి పిల్ల సైకో గ్యాంగులన్నీ పోతాయి" అని నారా లోకేష్ మండిపడ్డారు.

## కాంగ్రెస్‌కు సిగ్గుండాలి



- నేను చావు నోట్లో తల పెట్టాక ప్రకటన చేశారు..
- తర్వాత రాజీనామాల డ్రామాకు తెరలేపారు
- పదేళ్లుగా అధికారం లేక ఆకలితో కాంగ్రెస్ నేతలు..
- అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమాంతం మింగేస్తారు
- శివకుమార్ మనకు నీతులు చెబుతున్నాడు
- ఇక్కడ 24 గంటల విషయం ఆ సన్నాసికి తెలియదా?..
- ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

**ఉద్యమకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది ఉద్యమకారులను జైల్లో పెట్టిందని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ, ఢిల్లీలో పొత్తులు పెట్టుకొని 14-15 ఏళ్లు ఏడిపించిందన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేయాలని ఓ మంత్రిని కోరితే అమెరికాకు పారిపోయాడని, ఆనాడు కాంగ్రెస్, బీజేపీ నుంచి ఒక్కడు కూడా ముందుకు రాకుండా ఉద్యమానికి ద్రోహం చేశారని ఆరోపించారు.**

నల్లగొండ/కోదాడ/యాదాద్రి, అక్టోబరు 29: తెలంగాణ రాష్ట్రాన్ని తామే ఇచ్చామని చెప్పుకునేందుకు కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. రాజీ లేని పోరాటాలతో, గొప్ప ఉద్యమం చేస్తే తెలంగాణ వచ్చిందని, నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకుందన్నారు. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అని తాను చావు నోట్లో తల పెట్టాక కేంద్రం ప్రకటన చేసిందని, ఆ తర్వాత రాజీనామాల డ్రామాకు తెర లేపి, ఏడాది పాటు వాయిదా వేశారన్నారు. శ్రీకాంతాచారి లాంట ఎంతో మంది ఉద్యమకారుల ఆత్మబలిదానాల వల్ల తెలంగాణ వచ్చిందని, తెలంగాణ రాష్ట్రాన్ని తామే ఇచ్చామని చెప్పుకునేందుకు కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలని అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి, కోదాడ, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఉద్యమకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది ఉద్యమకారులను జైల్లో పెట్టిందని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ, ఢిల్లీలో పొత్తులు పెట్టుకొని 14-15 ఏళ్లు ఏడిపించిందన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేయాలని ఓ మంత్రిని కోరితే అమెరికాకు పారిపోయాడని, ఆనాడు కాంగ్రెస్, బీజేపీ నుంచి ఒక్కడు కూడా ముందుకు రాకుండా ఉద్యమానికి ద్రోహం చేశారని ఆరోపించారు. అప్పట్లో బూట్లు మోసి, చెంచాగిరీ చేసిన వారు ఇప్పుడు ఏది పడితే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్లుగా అధికారం లేక కాంగ్రెస్ నేతలు ఆకలితో ఉన్నారని, ఒక్కసారి అవకాశం ఇస్తే మేకల మందపై తోడేళ్లు దాడి చేసినట్లు రాష్ట్రాన్ని మింగేస్తారని కేసీఆర్ అన్నారు.



## పట్టాలపై మరో ఘోరం

- 10 మంది దుర్మరణం
- పలాస ప్యాసింజర్‌ను ఢీకొట్టిన రాయగడ రైలు
- 60 మందికిపైగా గాయాలు
- కేబుల్ సమస్యతో ఆగిపోయిన ప్యాసింజర్
- అదే లైన్‌లో వెనుక నుంచి ఢీకొట్టిన మరో రైలు
- విశాఖ మార్గంలో పలుచోట్ల నిలిపివేత

జామి/లక్కవరపుకోట/ఎస.కోట, అక్టోబరు 29: కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఘోరాన్ని మరచిపోకముందే... మరో రైలు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ప్యాసింజర్‌ను... అదే పట్టాలపై వచ్చిన మరో ప్యాసింజర్ రైలు వెనుక నుంచి ఢీకొట్టింది. విజయనగరం జిల్లా అలమండ- కంటకాపల్లి స్టేషన్ల మధ్య జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారు. 60 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. తొలుత ఆరుతో మొదలైన మృతుల సంఖ్య... సమయం గడిచేకొద్దీ పెరుగుతూ పోయింది. సంఘటన స్థలం వద్ద నెలకొన్న పరిస్థితులు, క్షతగాత్రుల సంఖ్యను చూస్తే... మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. రైల్వే అధికారులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలివి... పలాస ప్యాసింజర్ రైలు ఆదివారం సాయంత్రం 5.45 గంటలకు విశాఖలో బయలుదేరింది. విజయనగరం జిల్లా కొత్తవలస దాటిన తర్వాత ఓహెచ్ఆర్ కేబుల్‌లో సమస్య తలెత్తడంతో... 6.30 గంటల సమయంలో అలమండ మిడిల్ లైన్‌లో ఆగిపోయింది. అరగంట వరకు రైలు అక్కడి నుంచి కదల్లేదు. మరోవైపు... విశాఖపట్నం నుంచి సాయంత్రం 6 గంటలకు రాయగడ ప్యాసింజర్ విశాఖ నుంచి బయలుదేరింది. కేబుల్ సమస్యతో అదే పట్టాలపై మరో రైలు ఆగి ఉందన్న సమాచారం వెనుక వస్తున్న రైళ్లకు అందాలి. అవన్నీ ఎక్కడికక్కడ ఆగిపోవాలి. లోపం ఎక్కడ జరిగిందో తెలియదు కానీ, విశాఖ-రాయగడ ప్యాసింజర్ రైలు అదే పట్టాలపైకి వచ్చేసింది. ఆగకుండా పరుగులు తీసింది. రాత్రి 7 గంటల సమయంలో పలాస ప్యాసింజర్‌ను వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టింది. ఆ సమయంలో రాయగడప్యాసింజర్ గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పలాస ప్యాసింజర్ బోగీ, దాని ముందున్న మహిళల బోగీలు బాగా దెబ్బతిన్నాయి.

## సామాజిక విప్లవ సారథి జగన్‌కు జేజేలు

- మూడో రోజూ ప్రభంజనంలా వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర
- భీమిలి, బాపట్ల, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో యాత్రకు విశేష స్పందన
- రేపు పాడేరు, దెందులూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో బస్సు యాత్ర



అమరావతి : సామాజిక విప్లవ సారథి వైఎస్ జగన్ పరిపాలనకు ప్రజలు అడుగడుగునా జేజేలు పలుకుతున్నారు. వైఎస్సా ర్సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రను హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు.. జగనే రావాలి.. జగనే కావాలి' అంటూ అన్ని వర్గాలూ ఒక్క గళమై నినదిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు మూడో రోజు శనివారం ప్రజలు నీరాజనం పలికారు. గత 53 నెలులుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్ర వర్ణ పేదులకు చేస్తున్న మంచిని వివరించడానికి సీఎం జగన్ నాయకత్వంలో వైఎస్సార్సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర శనివారం విశాఖ జిల్లా భీమిలి, బాపట్ల జిల్లా బాపట్ల, వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో జరిగింది. ఈ బస్సు యాత్ర సోమవారం అల్లూరి సీతారామురాజు జిల్లా పాడేరు, ఏలూరు జిల్లా దెందులూరు, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గాల్లో జరగనుంది. బాపట్ల నియోజకవర్గంలో బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది. యాత్రకు ప్రజలు పూల తివాచీలతో ఘనస్వాగతం పలికారు. బస్సు యాత్ర నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం, సంగుపాలెం కోడూరు గ్రామాల మీదుగా మధ్యాహ్నం 1.10 గంటలకు చందోలులోని శ్రీ బండ్లమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరింది. అక్కడ అమ్మవారికి నేతలు పూజలు చేశారు. పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చందోలులోని నీలి బంగారయ్య ఉన్నత పాఠశాలలో పూర్తి చేసిన నాడు-నేడు పనులను పరిశీలించారు. విద్య, వైద్యం తదితర విభాగాల్లో జరిగిన అభివృద్ధిని ఎంపీ విజయసాయిరెడ్డి ప్రజలకు వివరించారు. యాత్ర రెడ్డిపాలెం, కర్లపాలెం మీదుగా సాయంత్రం 5.30 గంటలకు బాపట్ల చేరుకుంది. నియోజకవర్గంలోని యువకులు అధిక సంఖ్యలో ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ చేశారు. అంబేడ్కర్ సెంటర్‌లో సభ జరిగింది. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చేస్తున్న మేలును మంత్రులు వివరించిన సమయంలో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.




## అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం పట్టివేత

కృష్ణ. అక్టోబర్ 29 (జనసముద్రం న్యూస్ రిపోర్టర్ మహేందర్) శాసనసభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల పరిధిలోని 167 జాతీయ రహదారి కృష్ణ చెక్ పోస్ట్ దగ్గర ,కృష్ణ ఎక్సైజ్ పోలీస్ బృందం ఎస్.హెచ్.ఓ నారాయణపేట బృందంతో పాటు పోలీసు బృందం, ఎస్.ఎస్.బి (సశాస్త్ర సీమ బాల్) సాయుధబలగాలు బృందాలతో కలిసి ఆదివారం అనుమానాస్పద వాహన తనిఖీలు నిర్వహించారు. అ తనిఖీల్లో సుమారు 15,000/- రూపాయలు విలువైన 7 సిసాలు నాన్ డ్యూటీ పెయిడ్ గోవా మద్యం (5.05) లీటర్ లను సీజ్ చేసి ఒక కేసు నమోదు చేశారు.ఆ తనిఖీల్లో ఆర్.శ్రావణ కుమార్ ఎక్సైజ్ సిఐ, భవాని ఎస్సై, సయ్యద్ బాషా ఎక్సైజ్ కానిస్టేబుల్, రాజశేఖర్ పోలీస్ కానిస్టేబుల్ మరియు ఎస్.ఎస్.బి, కమాండ్స్ పాల్గొన్నారు.



## గ్యారంటీ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 29, ఖమ్మం జిల్లా, బోనకల్: ఆలపాడు గ్రామ కాంగ్రెస్ కామిటి ఆధ్వర్యంలో 8%ఒ%9 వార్డు లో తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డు, 6 గ్యారంటీ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ గ్యారంటీ కార్డు, మహాలక్ష్మి పథకం ప్రతి మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు భృతి, గ్యాస్ సీలిండర్ 500/- రూపాయలు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. ప్రతి రైతుకు రైతు భరోసా క్రింద ప్రతి సంవత్సరం రైతులకు 15000/-, కౌలు రైతులకు15000/- మరియు భూమి లేని నిరుపేదలకు, కూలీలకు 12000/- రూపాయలు, వరి పంటకు ఆ రోజు ఉన్న రేటు కంటే 500 రూపాయలు అదనం, గృహ జ్యోతి పథకం ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్. ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి. యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు తెలంగాణలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభిస్తారు. పెన్షన్ 4000/-. ఆరోగ్యశ్రీ బీమా 10 లక్షల రూపాయల. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు. జోనల్ ఇంచార్జి 8%ఒ%9 వార్డు ఇంచార్జ్ వేల్పుల రమేష్. మరిదు వీరబాబు, మరిదు సైదేశ్వరరావు, కాలసాని ఐత్యం, వేల్పుల ప్రభాకర్, మొండితోక జమలయ్య, నాయకులు, పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఆదివారం రోజున ఏర్పాటుచేసిన సమావేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ కు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికారంలో వస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కాలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి రెండు ఒకటేనని అన్నారు. రాబోయే రోజులలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేశారు. 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టును ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు మహిళలు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో భారీగా చేరికలు

హుజూరాబాద్ :, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన సుమారు 100 మంది బిఆర్ఎన్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అధ్వర్యంలో పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మండల ఉప సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు దంసాని తిరుపతి, తరిగొప్పుల నర్సయ్య, పెద్ది హరిశంకర్, పెద్ది అనిల్, పెద్ది శివకుమార్, అముర్త రాజ్కుమార్, కంచర్ల అశోక్, చిగుర్ల కుమార్, ఒట్టె దేవేందర్, మంకు అనిల్, పెద్ది శ్రీధర్లతో పాటు మరి కొంత మంది నాయకులు చేరారు.

# కేంద్రం పార్టీ ప్రకటించిన బీసీ ముఖ్యమంత్రి ప్రకటన పట్ల హర్షం

## కృష్ణ మండల బిజెపి నాయకులు



కృష్ణ. అక్టోబర్ 29 (జనసముద్రం న్యూస్ రిపోర్టర్ మహేందర్) మండల కేంద్రంలో ఆదివారం కేంద్ర పార్టీ ప్రకటించిన బీసీ ముఖ్యమంత్రి ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జాతీయ కౌన్సిలర్ మెంబర్ శ్రీ అమర్ కుమార్ దీక్షిత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల సూర్యాపేట సభలో హెూంశాఖ మాత్యులు అమిత్ షా ప్రకటించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి హామీ ఇవ్వడం పట్ల కేంద్ర నాయకత్వానికి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా , ప్రధానమంత్రి మోడీ , రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, సంపూర్ణమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. రాష్ట్రంలో ప్రధాన పార్టీలు కేవలం బీసీలను ఓటు బ్యాంకు యంత్రాలుగా ఎమ్మెల్యేల అభ్యర్థులను మాత్రమే ప్రకటిస్తూ వారిని ఓటు బ్యాంకు రాజకీయాలుగా పబ్బం గడుపుకుంటున్నారు. కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అత్యధికంగా 43 సీట్లను బీసీలకు కేటాయించడం జరిగింది. నిజమైన చిత్తశుద్ధిని బిజెపి మాత్రమే ప్రకటించింది. అధికారంలోకొస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా చేస్తామని చెప్పి ఏకైక రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ. నియోజకవర్గంలో ప్రజలకు, విద్యావంతులకు, యువకులకు, మహిళలకు అన్ని వర్గాల కులాల వారికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈసారి మక్తల్ నియోజకవర్గ ప్రజలకు బిజెపి ఎమ్మెల్యేను ఎన్నుకోవాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది. అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కేవలం ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటూ కాలం గడుపుతూ వస్తున్నది, ఇంకొక ప్రధాన పార్టీ కాంగ్రెస్ పార్టీ అమలకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ వంచనకు గురి చేస్తున్నారు. కాబట్టి విజ్ఞులైన ఓటర్ మహాశయులకు మనం అనేకసార్లు కోరుకునేది ఏమంటే ఈసారి కచ్చితంగా కమలం పువ్వుకు ఓటేసి ఇటు నియోజకవర్గంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలను ఎన్నుకొని అభివృద్ధి పట్ల ప్రయాణింప చేయాలని కోరుకుంటున్నాము. ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ సోమశేఖర్ గౌడ్ , జిల్లా నాయకులు మజ్జిగ సురేష్ , మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు నల్లె నరసప్ప, దండు రాఘవేంద్ర, నారాయణ బట్, ఎంపిటిసి కొంకల వెంకటేష్, మాజీ సర్పంచ్ డీకే కృష్ణప్ప, ఉప సర్పంచ్ తిమ్మప్ప, శంకరయ్య శెట్టి, సీనియర్ నాయకులు శంకరప్ప, ఆంజనేయులు ఆంజనేయులు, కాంద్రయ్య తిప్పన, జంషెడ్ నర్సింగప్ప, మోహన్ కుమార్, నాగప్ప, శక్తి సింగ్,,, బసవలింగ, తాయప్ప, రాయచూరు శరణం, శివకుమార్ పాల్గొన్నారు.

# నేను గెలిచిన వెంటనే చల్లూర్ ని మండలం చేస్తా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

### కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### చల్లూరు నుంచి 50 మంది బిజెపి నాయకులు బిఆర్ఎస్ లో చేరికలు




జన సముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 29తెలంగాణలోని రైతులందరికీ వారం పది రోజుల్లో లక్ష రూపాయల రుణమాఫీ కచ్చితంగా అవుతుందని ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ హుజరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం చల్లూరులోని స్వర్ణలత గార్డెన్ లో బిజెపి నాయకుల చేరికల సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధికి ఆకర్షతులే బిజెపి నుంచి సుమారు 50 మంది నాయకులు ఆదివారం బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కలిపి ఆహ్వానించారు. నన్ను గెలిపించిన వెంటనే చల్లూర్ని మండలం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ పార్టీ గెలవాలన్న కార్యకర్తలే ఆ పార్టీకి పట్టుకొమ్మలని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు సవివరంగాప్రజలకు వివరించాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. తెలంగాణ వస్తే చీకటిమయం అవుతుంది అని చెప్పినవారే నేడు తెలంగాణ వెలుగులు చూసి ఆశ్చర్యపోతున్నారని అన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కొత్త మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పథకాల ప్రవేశపెట్టారని అన్నారు. ముఖ్యంగా కెసిఆర్ కెసిఆర్ బీమా పేరున ప్రతి ఇంటికి 5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 3000 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ 15 లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం కేసీఆర్ కి ప్రజలపై ఉన్న ప్రేమే అన్నారు. గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రుణాన్ని కూడా అందిస్తున్నామని, బీసీ లోను కూడా నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి అందించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా కేసీఆర్ వెంటే నడుస్తున్నారని మూడోసారి కూడా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కెసిఆర్ దగ్గరకి వెళ్లి దండంపెట్టైనా సరే వెయ్యికోట్ల రూపాయల తీసుకువచ్చి సిద్దిపేట తరహాలో హుజురాబాద్ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి , గ్రామ సర్పంచ్ పొదిల్ల జ్యోతి రమేష్ , ఎంపిటిసి నల్లల మల్లయ్య చల్లూర్ గ్రామం అధ్యక్షుడు కుమార్ మాజీ సర్పంచ్ జక్కు, నారాయణ, మాజీ ఎంపీటీసీలు శంకర్, రమణారెడ్డి, ఒంగోని గోపాల్, లతో పాటు టిఆర్ఎస్ లో చేరిన నాయకులు పొన్నాల సదయ్య, బండి సమ్మయ్య, శ్రీకాంత్, చంద్రయ్య, బింగోని క్రాంతికుమార్, గణేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ

## బ్రాహ్మణ అభ్యర్థిని ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తాం



జనసముద్రం అక్టోబర్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅసెంబ్లీ ఎన్నికలలో 9శాతం ఉన్న బ్రాహ్మణ ఆర్యవైశ్యులకు తగు గుర్తింపు లభించడం లేదు. ఈ రెండు సమాజాలకు ఒక్కో సమాజానికి 6 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని ప్రధాన పార్టీలను డిమాండ్ చేయటం కూడా జరిగింది. అయినప్పటికీ ప్రధాన పార్టీలు మన డిమాండ్ ను పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. మన డిమాండు లో భాగంగా ఖమ్మం అసెంబ్లీ సీట్లు బ్రాహ్మణులకు కేటాయించాలని ప్రధాన పార్టీలను కోరడం కూడా జరిగింది. అయినా మనకు ఖమ్మం అసెంబ్లీ సీటు లభించలేదు. మనం మొదటి నుండి డిమాండ్ చేస్తూ జనవరి 31వ తేదీన ఖమ్మంలో జరిగిన బ్రాహ్మణ పాదయాత్రలో కూడా ఖమ్మం అసెంబ్లీ సీటు బ్రాహ్మణులకు కేటాయించాలని డిమాండ్ చేయటం కూడా జరిగింది.జిల్లా కేంద్రాలలో బ్రాహ్మణ ఆర్యవైశ్యుల జనాభా అత్యధిక శాతం లో ఉన్నారు ఈ ఓట్లతో గెలుపోటములను ప్రభావితం చేయగల శక్తి ఈ రెండు సమాజాలకు ఉన్నది. మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సుమారు 20 మందికి పైగా ఎమ్మెల్యేలు 5 గురు ఎంపీలు 6 గురు రాజ్యసభ సభ్యులు 4గురు మంత్రులు బ్రాహ్మణ సమాజం నుండి ఉన్నారు. ఆర్యవైశ్యులు కూడా అధిక సంఖ్యలోనే ఉండేవారు. గత రెండు దశాబ్దాలుగా చట్టసభలలో వీరి సంఖ్య భూతద్దం పెట్టి చూసి నా అగుపించని సంఖ్యలో ఉండి ఈ రెండు సమాజాలకు తగు ప్రాధాన్యం లభించడం లేదు .గత దశాబ్ద కాలంగా ఉభయ తెలుగు రాష్ట్రాల మంత్రివర్గంలో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది.ప్రధాన పార్టీలు బ్రాహ్మణులకు తగు సీట్లు కేటాయించక పోయి నా. ఖమ్మం అసెంబ్లీ సీటు బ్రాహ్మణులకు కేటాయించని పక్షంలో ఆర్యవైశ్యుల సహాయం కోరి స్వతంత్ర అభ్యర్థిగా బ్రాహ్మణ సమాజం నుండి పోటీకిదించుతామని ఖమ్మంలో జరిగిన బ్రాహ్మణ పాదయాత్రలో ప్రకటించడం జరిగింది. కావున అసెంబ్లీ ఎన్నికలలో ఖమ్మం అసెంబ్లీ నుండి పోటీ చేసే బ్రాహ్మణ అభ్యర్థిని రెండు మూడు రోజులలో ప్రకటిస్తామని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల .రవికుమార్ శర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి రమణ ఉపాధ్యక్షులు పి .రామప్ప శాస్త్రి డాక్టర్ హనుమంతరావు కోశాధికారి యం. రామాచార్యులు జిల్లా ప్రముఖులు కాకరాల. శ్రీనివాస్ శర్మ బుక్కపట్నం. రామాచార్యులు భాస్కరుని .సత్యప్రసాద్ శర్మ వెలది .మోహన్ శర్మ కంజర్ల. జగన్నాధాచార్యులు కలకోట .రఘురాండి .సాయి కిరణ్ శర్మ తెలియజేశారు



## గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచుల ఫోరమ్

## అధ్యక్షుడు కొండ గణేష్ మరియు యమ్ పి పి సారబండ్ల ప్రభాకర్ రెడ్డి

(జనసముద్రం న్యూస్ సైదాపూర్ ) సైదాపూర్ మండలంలో అమ్మానాగుర్తి గ్రామంలో గడప గడప ప్రచారంలో పాల్గొన్న మండల నాయకులు పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్యసొసైటీ చేర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి బిళ్ళ వెంకటరెడ్డిసర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కొండ గణేష్ యమ్ పి పి సారాబండ్ల ప్రభాకర్ రెడ్డిరైతు కోఆర్డినేటర్ రావుల రవిందర్ రెడ్డి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎల్కాపెల్లి రవీందర్గ్రామా శాఖ అధ్యక్షులు గోనెల శ్రీనివాస్మాజీ సర్పంచ్ సర్జనా ఎల్లయ్య పుదరి ప్రభాకర్రైతు కమిటీ మెంబెర్ వేముల రాజయ్య యూత్ నాయకులు భీంరెడ్డి అరుణ్ రెడ్డి ఆడెపు శివకుమార్మహ్మద్ అఫ్రీద్ సీనియర్ నాయకులుముత్యాల వీరారెడ్డిరాయిశెట్టి ెంద్రయ్య శ్రీపతి కోటి కుక్కముడి యాదగిరిఎండీ మౌలానాఅందే స్వామి తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు కార్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి మన ప్రియతమ యం ఎల్ ఎ సతిష్ బాబు ని బంపర్ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు



## తుంగతుర్తి సమర శంఖారావం సభ గ్రాండ్ సక్సెస్

### సీఎం కేసీఆర్ నోట...కిషోర్ చాలా హుషారు

### ఆయన పట్టు వదలని విక్రమార్కుడు

### నన్ను ఒప్పించి నిధులు తీసుకొచ్చి తుంగతుర్తిని అభివృద్ధి చేశాడు

అక్టోబర్ 29 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి(తడకమళ్ల రమేష్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి)సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లో జరిగిన తుంగతుర్తి సమర శంఖారావం లో సీఎం కేసీఆర్ సభను ఉద్దేశించి సీఎం కేసీఆర్ మాట్లాడుతూ....తెలంగాణలో మూడోసారి జరిగే ఎన్నికల్లో పార్టీల వైఖరిత, చరిత్రను ఓటర్లు పరిశీలించుకోవాలి గతంలో తుంగతుర్తిలో గోదావరి జలాలు రావాలంటే... అనే నినానాదాలు గోడలపై కనిపించేదితుంగతుర్తి పోరాటాల గడ్డ.. కరువు ప్రాంతంగా మారింది నేడు తుంగతుర్తిలో ఒక్క వానపడితే అన్ని చెరువులు మత్తడి తొక్కెలు కనిపిస్తున్నాయి..కాళేశ్వరంతో గోదావరి జలాలను పట్టుబట్టి తెచ్చుకోవడంతో లక్ష 20 వేల ఎకరాలు సాగులోకి వచ్చాయి దేవాదుల ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి తీసకవస్తాంబునాదికాని కాల్వల వెలడబ్లు చేసి బస్వాపురంకు అనుసందానం చేసి మోత్కురు, అడ్డగుడూరు మండలాలకు నీరు అందిస్తాం ... దీంతో నియోజకవర్గంలో 2లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి ఎన్నికలు రాగానే వివిధ పార్టీల నాయకులు ప్రజల ముందుకు వస్తారు.. ప్రజలు గమనించాలి కాంగ్రెస్ పార్టీ వంచించి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో వచ్చిన తెలంగాణ ఇవ్వలేదు..కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో.. అని పోరాడితేనే తెలంగాణ వచ్చింది మనం పోరాడితోనే వచ్చింది తెలంగాణ.. కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు సభలో నేను మాట్లాడిన మాటలనను సభికులు గ్రామాల్లోకి వెళ్లి చర్చ జరపాలి అనుకోని విధి వంచితులైన వారిని ఆదుకోవడం కోసమే పింఛన్లు ఇస్తున్నాం అధికారులు రూ. 600 ఇవ్వమంటే నేను పింఛన్ పథకాన్ని రూ. 1000తో ప్రారంభించారాష్ట్ర ఆదాయం పెరుగుదలను బట్టి పింఛన్లు, కళ్యాణలక్ష్మీని పెంచుకుంటూ పోయాం భారత దేశంలో రైతుబంధు పథకాన్ని ప్రారంభించిందే బీఆర్ఎస్ పార్టీ వ్యవసాయ పరిశోదకులు ఎంఎస్ స్వామినాథన్ రైతుబంధు పథకాన్ని ఎన్నో సార్లు పొగిడారువిద్యుత్ రంగంలో 1100ల యూనిటర్ తరసరి ఆదాయంతో ఉన్న తెలంగాణ నేడు 2200 యూనిట్లలో ముందు వరుసలో ఉంది పేదలు, రైతులు, వ్యవసాయ విప్లవం, ఐటీ రంగుల్లో పెట్టుబడులు మన ( పిడికేడు మందితో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది... ఉద్యమాన్ని వదిలేస్తే మాకు రాళ్లతో కొట్టి చంపమని చెప్పిన నాయకుడు నేను నల్గొండ జిల్లా దామరచర్లలో 30వేల కోట్లతో దేశంలో ఆట్రా మెగా ఫరవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశాందళిత బందుకు ఒక మండలం తీసుకుంటాం అని నేను అడిగితే ఎక్కువ దళితులు ఉన్న తిరుమలగిరిని తీసుకున్నాడు కిషోర్ చేసిన సేవలు నీళ్లకు, 15 సబ్ స్టేషన్లకు తెచ్చినందుకు ఈ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి పోలీసుల దెబ్బతు తీని జైలుకు పోయి పోరాడిన గాదరి కిషోర్ కు గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గానికి మొత్తం దళిత బందు పథకాన్ని అమలు చేస్తాగతంలో కాంగ్రెస్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉండే వాటిని పూర్తిగా వేసుకున్నాంమా తండాలో మా రాజ్యం కావాలని గిరిజనులు పోరాడితే నాడు ఏ పాలకులు పట్టించుకోలేదు ఇప్పుడు తుంగతుర్తి నియోజకవర్గంలో 27 తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశాం నియోజకవర్గ ప్రజల అవసరాలకు 100 పడకల ఆసుపత్రిని తీసుకవచ్చింది కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దయాలసిస్ రోగులకు కూడా పింఛన్లు ఇస్తున్నాంగతంలో తుంగతుర్తిలో స్థూపాలు కనబడేవి...ఇప్పుడు అద్భుతమైన నియోజకవర్గంగా మారిందికాంగ్రెస్ పార్టీ అధికారం లేక ఆవురు ఆవురుమంటూ చూస్తుంది... ధరలణి పోతే రైతు బంధు డబ్బులు, ధాన్యం అమ్మిన డబ్బులు ఏలా వస్తాయి..సభకు వచ్చిన ప్రజల మద్దతు చూస్తుంటే కిషోర్ భారీ మెజార్టీతో గెలుస్తడని తెలుస్తుంది ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో... విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ శాసనసభ్యులు మరియు సూర్యాపేట జిల్లా చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు రాజ్యసభ సభ్యులు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ ఆయిల్ పెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల కృష్ణారెడ్డి చెరుకు సుధాకర్ సోమిరెడ్డి కాసోజు శంకరమ్మ జిల్లా రైతు సమన్వయ కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు మున్సిపల్ చైర్మన్ లు ఎఫ్ ఏ సి ఎస్ సి చైర్మన్ లు ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మధిర నియోజకవర్గం లో ఘనంగా పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ మధిర అక్టోబర్ 29మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్స్ , రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమ లు నిర్వహించారు ఈ సందర్భంగా మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ రక్తదానం చేశారు కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్స్ నాయకులు డా కోట రాంబాబు మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా గారు,నిడమానూరు వంశీకృష్ణ , కొన ధనికుమార్ గారు, కర్నాటి రామారావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమటి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు



## నందిగం ఈశ్వరాచారికి నివాళులర్పించిన సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ మధిర అక్టోబర్ 29 , దెందుకూరు గ్రామ వాసి ఈశ్వరాచారి గారు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించిన సొసైటీ చైర్మన్ కోటవెంకటకృష్ణ గారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు గారు సొసైటీ డైరెక్టర్ నన్నెబోయిన గంగరాజు గారు మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## నిజం గెలవాలి అంటూ నిరసన తెలియజేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

జనసముద్రం న్యూస్:అక్టోబర్,29. శ్రీ సత్యసాయి జిల్లా: జిల్లా ఇంచార్జ్ సోమశేఖర్: శ్రీ సత్యసాయి జిల్లా,పుట్టపర్తి న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తోన్న జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం అంటూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం ఏడు గంటల నుండి ఏడు గంటల ఐదు నిమిషాల వరకు కళ్లకు గంతలు కట్టుకొని “సైకో డౌన్ డౌన్” “నిజం గెలవాలి” అంటూ నినాదాలు చేస్తూ అనంతపురంలోని తన స్వగృహంలో నిరసన తెలియజేశారు.అవినీతి అంధకారంలో కూరుకుపోయిన జగన్మోహన్ రెడ్డికి కళ్ళు తెరిపించేలా ప్రజలందరూ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.నేరం నిరూపించకుండా 51 రోజులుగా కేవలం ఆరోపణలు చేస్తూ జగన్ కక్ష సాధింపు చేస్తున్నాడని వైసిపి నేతల మాటలు చూస్తుంటే బాబు గారి భద్రతపై అనుమానాలు ఉన్నాయని పల్లె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన సామకోటి ఆదినారాయణ

జనసముద్రం న్యూస్:అక్టోబర్,29. శ్రీ సత్యసాయి జిల్లా: జిల్లా ఇంచార్జ్ సోమశేఖర్: శ్రీ సత్యసాయి జిల్లా,పుట్టపర్తి న్యూస్: పుట్టపర్తి మండల కేంద్రం కప్పలబండకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపాల మూర్తిని అనారోగ్యం కారణంగా తన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆ విషయం తెలుసుకొని గోపాల మూర్తిని పరామర్శించిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ.అనంతరం సామకోటి మాట్లాడుతూ…వారికి ఇలా జరగడం నా మనసును కలచివేసింది వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని మీరు అధైర్య పడకండి అని,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలియజేసి వారు మళ్లీ త్వరగా కోరుకోవాలని ఆ భగవంతుని కోరుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు,శ్రీనివాసులు,నాగరాజు,గంగాద్రి,తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్వేలి మండలానికి చెందిన సామాన్య రైతుబిడ్డ.. గణితంలో అగ్రశ్రేణి శాస్త్రవేత్తగా రాణింపు

### ప్రపంచ అగ్రశ్రేణి శాస్త్రవేత్త ల జాబితాలో వరుసగా 4 వ సారి డాక్టర్ శివ కృష్ణంరాజుకు చోటు



అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ రిపోర్టర్ శంకర్ రాజు అక్టోబర్ 29 జన సముద్రం న్యూ॰అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం లోఅమెరికా స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రకటించిన ప్రపంచ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో వరుసగా నాలుగవసారి చోటు పొందిన ఆచార్య చక్రవర్తుల శివకృష్ణం రాజు పుట్టిన గ్రామం యం రాచపల్లికి, చిట్వేలి మండలానికి మణిహారంగా నిలిచారు.చక్రవర్తుల రాజేంద్ర రాజు,కళావతిల మొదటి సంతానం అతను 32 సంవత్సరాలు నిండని తాను గణితంలో డాక్టరేట్ పట్టా పొంది సౌత్ కొరియాలోని ప్రపంచ ప్రసిద్ధి పొందిన “హనయాంగ్” విశ్వవిద్యాలయం విజిటింగ్ రీచర్చర్ గాను, బెంగుళూరు గీతం విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. “అప్లైడ్ మ్యాథమెటిక్స్’ విభాగంలో నిరంతరం పరిశోధన చేస్తూ తన ప్రచురణలకు అత్యధిక ప్రజాదరణ లభించడంతో వరుసగా నాలుగవసారి అమెరికా స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ ప్రకటించే అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో తాను నిలిచారు.తన చదువు స్థానిక చిట్వేలి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, పుల్లంపేట నందు ఇంటర్మీడియట్,డిగ్రీ పీజీ తిరుపతి యూనివర్సిటీ, డాక్టర్ రేట్ ను వేలూరులో పొందిన తాను బెంగళూరులో గీతం యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తూ ఇతరులకు డాక్టరెట్ ఇచ్చే స్థాయికి చేరడం నిజంగా గ్రామానికే కాదు మండలానికి కూడా గర్వకారణమని పిలవక మానదు. ఈ క్రమంలో రైల్వే కోడూరు మండలం సి.కమ్మపల్లికి చెందిన మద్దిన.దినేష్ మ్యాథమెటిక్స్ విభాగంలో గీతం యూనివర్సిటీ నుంచి శివ కృష్ణంరాజు ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు శనివారం డాక్టరేట్ పట్టాను పొందినట్లు



తెలపడంతో డాక్టర్ శివకృష్ణరాజు గొప్పతనం చిట్వేలి కే కాక కోడూరు చెప్పుకుంటూ పోతే మన ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణం అని చెప్పక తప్పదు . సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అతనికి చదువుపై ఉన్న మక్కువను గుర్తించి ఎదుగుదలకు ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి గ్రామంలో ఉండే తన మేనమామ దాసనపు ప్రకాశం రాజు,అత్త భాగ్యలక్ష్మి,వారి కుమారులు సత్యనారాయణ రాజు గంగురాజు (బుజ్జి ) వారి ప్రోత్సాహం సహాయం మరువలేనిదని శివ కృష్ణంరాజు సోదరుడు చక్రవర్తుల వరుణ్ కుమార్ రాజు తెలియపరిచారు.అతని ఎదుగుదలకు అభినందిస్తూ చిట్వేలి మండల ప్రజలు డాక్టర్ చక్రవర్తుల శివ కృష్ణంరాజు ను అభినందించారు. ఆచార్య డాక్టర్ చక్రవర్తుల శివకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ ప్రోత్సాహం అభినందనలు అంతా తన మేనమామ ప్రకాశంరాజు కు అంకితం చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# మా గ్రామంలో రోడ్డుకి మరమ్మతులు చేపట్టండి

### ప్రమాదానికి పొంచి ఉన్న బి.కొత్తపల్లి రోడ్డు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి న్యాయం చేస్తాం సర్పంచ్ సరస్వతి,శంకర్ హామీ

జనసముద్రం న్యూస్:అక్టోబర్,29. శ్రీ సత్యసాయి జిల్లా: జిల్లా ఇంచార్జ్ సోమశేఖర్: అమడగూరు న్యూస్: అమడగూరు మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దుల్లోని చినగానపల్లి పంచాయతీ బావాజీ గాని కొత్తపల్లి ప్రధాన రహదారి ప్రమాదానికి పొంచి ఉందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తులు ఆదివారం నాడు పాత్రికేయులతో మాట్లాడుతూ…2021 సంవత్సరం నుండి మరమ్మత్తులో ఉన్న మా ఊరు రోడ్డు మాకు వాహన రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని చినుకు పడితే ఒక వాహనం కూడా పోవుడానికి రావడానికి అనుకూలాలు లేవని కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మా గ్రామం చుట్టూ చెరువులు డ్యాములు,కొండలు ఉండడంతో వృద్ధులు,వికలాంగులు,విద్యార్థిని విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని అనేకసార్లు అనేకమంది అధికారులకు స్పందన కార్యక్రమంలో కూడా దరఖాస్తులు అందించామని ఇంతవరకు మా గ్రామానికి రోడ్డుకి ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టలేదని వర్షాలు వస్తే గ్రామస్తులు గ్రామానికి పరిమితం కావాలని మా గ్రామానికి ఈ ప్రమాదంలో ఉన్న రోడ్డు ఒకటే గ్రామస్తులకు ఆధారమని ఇప్పటికైనా మా గ్రామ ప్రజలు ఆవేదనను పట్టించుకుని పై అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టి మా గ్రామాన్ని ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణమ్మ,పార్వతమ్మ,కృష్ణారెడ్డి,శాంతమ్మ,గంగ రత్నమ్మ,సుశీలమ్మ,రాజేశ్వరి,నారాయణ



రెడ్డి,శంకర్ రెడ్డి,సుజాతమ్మ,రమణ,అక్కులమ్మ,వెంకటప్ప,రామలక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు. రోడ్డు మరమ్మత్తులపై సర్పంచుని వివరణ కోరగా… కర్ణాటకకు కిలోమీటర్ల దూరంలో ఉన్న బావాజీ గాని కొత్తపల్లి ప్రధాన రోడ్డు తాత్కాలికంగా 2021 సంవత్సరం ఒకసారి 2022 సంవత్సరం ఇంకొకసారి హిటాచి జెసిబి లతో రోడ్డు మరమ్మతులు చేపట్టినామని కానీ స్థిర స్థాయిగా రోడ్డు మరమ్మతులు చేపడితే ఆ గ్రామస్తులకు అందరికీ మంచి జరుగుతుందని ఈ విషయంపై అనేకసార్లు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అధికారులు స్పందించకపోవడం రోడ్డు మరమ్మతులు వాయిదాలు పడుతున్నాయని అతి తొందరలో రోడ్డు మరమ్మతులు చేపట్టే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి న్యాయం చేస్తామని సర్పంచ్ సరస్వతి శంకర్ హామీ ఇచ్చారు.

# స్వేచ్ఛయుత ఓటింగ్ కోసమే ఫ్లాగ్ మార్చ్: సీఐ కృష్ణ





జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట్:అక్టోబర్ 29: ప్రజల స్వేచ్ఛయుత ఓటింగ్ కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆంధ్ర బోర్ ఏరియా నుంచి అంబేద్కర్ చౌక్ మీదుగా పాత బస్టాండ్ వరకు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ… అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకునేలా విశ్వాసాన్ని నింపడానికే ఫ్లాగ్ మార్చ్ అని వివరించారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు సజావుగా జరుగడానికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని పోలీస్ వ్యవస్థ పౌరులకు రక్షణ కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎన్నికలు సజావు జరుగడానికి అందరూ సహకరించాలని కోరారు. పార్టీల నాయకులు, హద్దులు దాటవద్దన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కావతు లో లక్షెట్టిపేట్, దండేపల్లి, జన్నారం ఎస్సైలు లక్ష్మణ్, ప్రసాద్, సతీష్ లతో పాటు ఏ ఎస్సై లు, సుమారు 150 మంది కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్:అక్టోబర్29: ఇటీవల తప్పిపోయిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఆదివారం సాయంత్రం ఎస్సై లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం,లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఈరు బీరయ్య (38) వ్యక్తి మానసిక పరిస్థితి బాగాలేదన్నారు. మానసికంగా గత కొద్దిరోజులుగా చనిపోతానని ఇంట్లో వాళ్ళతో అంటే ఇంట్లోవాళ్ళు ఓదార్చారని, అదేక్రమంలో గత 6 రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోగా మృతుని భార్య ఈరు పద్మ పిర్యాదు మేరకు లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందిన్నారు. తప్పిపోయిన వ్యక్తి కోసం గాలించగా కుటుంబసభ్యులకు చెల్లంపేట శివారులో మృతదేహం కనిపించిందని, మృతుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడన్నారు. మృతుని భార్య ఈరు పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణ్ పేర్కొన్నారు.



## అభివృద్ధిని చూసే చేరికలు

### బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్: అక్టోబర్29: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే బీ ఆర్ ఎస్ లో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 13 వ వార్డు నుంచి పలువురు ఇతర పార్టీల నాయకులు బీ ఆర్ ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా విజిత్ మాట్లాడుతూ… సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వివరించారు. రైతు బంధు, రైతు భీమా, ఆసరా, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలు దేశంలో ఎక్కడ లేవని కొనియాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ కు అండగా ఉండి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుమారుగా 50 మంది నాయకులు, కార్యకర్తలు బీ ఆర్ ఎస్ లో చేరారు. మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,బీ ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు సురేష్ నాయక్, మెట్టు కళ్యాణి రాజు, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు చాంద్,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్‌పై బేర్ పట్టు

## 5 సెషన్లలో రూ.14.60 లక్షల కోట్లు ఫట్

## సెన్సెక్స్ మరో 523 పాయింట్లు డౌన్



న్యూఢిల్లీ: ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య పోరు తద్వారా ఏర్పడిన రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ మార్కెట్‌ను వరుసగా ఐదో రోజున కూడా నష్టాల బాటలో నడిపించాయి. ఫైనాన్షియల్, ఐటీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో బుధవారం సెన్సెక్స్ మరో 522.82 పాయింట్లు క్షీణించి 64,049.06 వద్దకు జారుకుంది. నిఫ్టీ 159.60 పాయింట్లు కోల్పోయి 19,122.15 వద్ద ముగిసింది. గడిచిన ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,379 పాయింట్లు, నిఫ్టీ 690 పాయింట్లు పతనమవగా.. మార్కెట్ సంపద రూ.14.60 లక్షల కోట్లకు పైగా తరిగిపోయి రూ.309.22 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 24 నష్టపోగా.. ఇన్ఫోసిస్ షేరు 2.76 శాతం క్షీణించి టాప్ లూజర్‌గా మిగిలింది. ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు ఒకటిన్నర శాతానికి పైగా నష్టపోయాయి. టాటా స్టీల్ మాత్రం ఒక శాతానికి పైగా లాభపడింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.52 శాతం నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే.. టెక్నాలజీ, టెలికాం, యుటిలిటీస్, ఐటీ, పవర్ సూచీలు ఒక శాతానికి పైగా క్షీణించాయి. ఫైనాన్షియల్ సర్వీసెస్ 0.83, బ్యాంకెక్స్ 0.70 శాతం తగ్గాయి. మెటల్ సూచీ మాత్రమే లాభపడింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు కోల్పోయి రూ.83.18 వద్ద ముగిసింది. డాలర్ బలోపేతం, ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు ధర ఒక దశలో 88 డాలర్ల ఎగువన ట్రేడైంది. కాగా, ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం 1,988 డాలర్లు, వెండి దాదాపు 23 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

మామాఎర్త్, డెర్మా కో వంటి పర్సనల్ కేర్ ఉత్పత్తుల బ్రాండ్ల యాజమాన్య సంస్థ హెూనాసా కన్స్యూమర్ లిమిటెడ్ ఐపీఓ ఈనెల 31న ప్రారంభమై వచ్చేనెల 2న ముగియనుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.365 కోట్ల విలువైన తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రస్తుత ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు, వాటాదారులకు చెందిన 4.12 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనుంది. కాగా, బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపీఓ తొలి రోజు ముగిసేసరికి, ఇష్యూ సైజులో 69 శాతానికి సమానమైన బిడ్లు దాఖలయ్యాయి.

# రికవరీ ఏజెంట్ల ముకుతాడు బిగింపు



ముంబై: బ్యాంకులు, ఆర్థిక సంస్థల రికవరీ ఏజెంట్ల నిబంధనలను ఆర్‌బీఐ మరింత కఠినం చేసింది. రుణబకాయిల విషయంలో ఆయా సంస్థలు గాని, రికవరీ ఏజెంట్లు గాని ఉదయం 8 గంటల కన్నా ముందు, రాత్రి 7 గంటల తర్వాత కస్టమర్లకు ఫోన్ చేయరాదని తేల్చి చెప్పింది. అలాగే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు విధాన నిర్ణయం, రుణ మంజూరు వంటి కీలక మేనేజ్‌మెంట్ విధులను ఔట్‌సోర్స్ చేయరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ముసాయిదా మాస్టర్ డైరెక్షన్ నిబంధనలు జారీ చేసింది. డైరెక్ట్ సేల్ ఏజెన్సీలు, డైరెక్ట్ మార్కెటింగ్ ఏజెంట్లు, రికవరీ ఏజెంట్లకు ఆర్థిక సంస్థలు విస్తృత ప్రవర్తనా నియమావళిని రూపొందించి అమలుపరచాలని సూచిస్తూ కస్టమర్లకు ఏ సమయంలో కాల్ చేయాలి, కస్టమర్ల సమాచార గోప్యతను ఎలా కాపాడాలి, వివిధ ఉత్పత్తులకు సంబంధించిన నియమ నిబంధనలు కస్టమర్లకు ఎలా వివరించాలి అనే అంశాల్లో శిక్షణ ఇవ్వాలని కూడా ఆదేశించింది. అలాగే కస్టమర్లు/హామీదారులు, వారి బంధుమిత్రుల ఇళ్లలోకి చొరబడకూడదని, వారిని బహిరంగంగా అవమానించరాదని తేల్చి చెప్పింది. ఈ ముసాయిదాపై నవంబరు 28లోగా ఆసక్తి గల వర్గాలు తమ అభిప్రాయాలు తెలియచేయాలని సూచించింది. రుణ సమాచార కంపెనీలు (సీఐసీ) కస్టమర్ల సమాచారం నవీకరించడంలో 30 రోజులకు పైబడి జాప్యం అయినట్టయితే రోజుకి రూ.100 నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆర్‌బీఐ ప్రకటించింది. గురువారం ఈ మేరకు సర్క్యులర్ జారీ చేస్తూ పరిహారం చెల్లించేందుకు సంబంధిత సంస్థలు నిరాకరించినట్టయితే ఫిర్యాదుదారులు బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించవచ్చునని సూచించింది. క్రెడిట్ సమాచార రిపోర్టింగ్‌లో అవకతవకలు, సీఐసీల పనితీరుపై ఫిర్యాదులు పెరిగిన నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ చర్య తీసుకుంది. ప్రస్తుతం దేశంలో సిబిల్, ఈక్విఫాక్స్, ఎక్స్‌పీరియెన్, సీఆర్ఐఎఫ్ హైమార్క్ వంటి కంపెనీలు క్రెడిట్ సమాచార సేవలందిస్తున్నాయి. కస్టమర్లకు పరిహారం చెల్లించేందుకు వీలు కల్పించే వ్యవస్థలు, ప్రాసెసలు అమలులోకి తేవడానికి సీఐసీలకు ఆరు నెలల గడువు ఇస్తున్నట్టు ప్రకటించింది.

### డిపాజిట్ల ముందస్తు.. విత్‌డ్రాయల్ పరిమితి కోటి

బ్యాంకు డిపాజిట్ల ముందస్తు విత్‌డ్రాయల్ పరిమితిని ఆర్‌బీఐ రూ.కోటికి పెంచింది. ప్రస్తుతం ఆ పరిమితి రూ.15 లక్షలే ఉంది. కోటి రూపాయల లోపు అన్ని రకాల టర్మ్ డిపాజిట్లను గడువు కన్నా ముందుగా విత్‌డ్రా చేసేందుకు అనుమతించాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. ప్రీమెచ్యూర్ ఆప్షన్ అందుబాటులో ఉండదన్న నిబంధనపై డిపాజిట్ పరిమాణం, కాలపరిమితితో పని లేకుండా సాధారణ వడ్డీరేటుకు భిన్నమైన వడ్డీరేటుతో డిపాజిట్లు స్వీకరించేందుకు కూడా ఆర్‌బీఐ అనుమతించింది. బల్క్ డిపాజిట్లకు ఇలాంటి సదుపాయం కల్పించవచ్చునని పేర్కొంది. ఎన్ఆర్ఇ, రూపీ (ఎన్ఆర్ఇ), ఆర్డినరీ ఎన్ఆర్ఓ డిపాజిట్లన్నింటికీ కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపింది.

# భారత్, వర్ధమాన మార్కెట్లలో కంపెనీల కొనుగోళ్లు: డాక్టర్ రెడ్డీస్

## త్రైమాసిక లాభంలో 33 % వృద్ధి

## ఆదాయం రూ.6,880 కోట్లు

## రికార్డు స్థాయికి ఆదాయ, లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికానికి డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఆకర్షణీయ ఫలితాలు ప్రకటించింది. అమెరికా, యూరప్ మార్కెట్లలో జెనరిక్ ఔషధాల విక్రయాలు పెరగడం ఇందుకు దోహదం చేశాయి. దీంతో సెప్టెంబరు త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన డాక్టర్ రెడ్డీస్ రూ.1,480 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాది క్రితం ఇదే కాలంలో ఆర్జించిన రూ.1,112.8 కోట్ల లాభంతో పోలిస్తే 33 శాతం పెరిగింది. సమీక్షా త్రైమాసికానికి ఆదాయం 9 శాతం వృద్ధితో రూ.6,305.7 కోట్ల నుంచి రూ.6,880.2 కోట్లకు చేరింది. ఒక త్రైమాసికానికి ఇప్పటి వరకూ ఇవే అత్యధిక ఆదాయ, లాభాలని డాక్టర్ రెడ్డీస్ ఎండీ, సహ చైర్మన్ జీవీ ప్రసాద్ తెలిపారు. యూఎస్ జెనరిక్స్ బిజినెసకు సంబంధించి మార్కెట్ వాటా, విక్రయాలు పెరిగాయి. యూరప్ మార్కెట్లో ఆకర్షణీయ వృద్ధిని నమోదు చేశామని చెప్పారు. 30 ఔషధాల విడుదల లక్ష్యం: అమెరికాలో ప్రస్తుతం విక్రయిస్తున్న విక్రయాలు పెరిగాయి. ధరల క్షీణత స్థిరపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి అమెరికా మార్కెట్లో 25-30 ఔషధాలను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఈఓ ఎరెజ్ ఇజ్రాయెలీ అన్నారు. గ్లోబల్ జెనరిక్స్ విక్రయాల్లో 9% వృద్ధి: సెప్టెంబరు త్రైమాసికంలో జెనరిక్ ఔషధాలు విక్రయాలు 9 శాతం పెరిగి రూ.5,594.6 కోట్ల నుంచి రూ.6,108.4 కోట్లకు చేరినట్లు డాక్టర్ రెడ్డీస్ తెలిపింది. ఉత్తర అమెరికా విక్రయాలు రూ.2.800 కోట్ల నుంచి రూ.3,170 కోట్లకు చేరాయి. యూరప్ విక్రయాలు 26 శాతం పెరిగి రూ.528.6 కోట్లకు చేరాయని వెల్లడించింది. భారత్‌లో అమ్మకాలు 3 శాతం పెరిగి రూ.1,150 కోట్ల నుంచి రూ.1,186 కోట్లకు చేరాయి. వర్ధమాన దేశాల విక్రయాలు ఒక శాతం క్షీణించి రూ.1,216.3 కోట్లకు పరిమితమయ్యాయి. రెండో త్రైమాసికంలో కంపెనీ రూ.320 కోట్ల పెట్టుబడులు పెట్టింది. భారత మార్కెట్‌పై దృష్టి: దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించనున్నట్లు సంస్థ సీఈఓ ఇజ్రాయెలీ తెలిపారు. ప్రస్తుతం ప్రవేశపెడుతున్న సెలెవిడా వంటి ఉత్పత్తులు భవిష్యత్ వృద్ధికి మూలస్తంభాలుగా ఉంటాయన్నారు. వర్ధమాన దేశాల్లోనూ వ్యాపార వృద్ధికి దోహదం చేసే చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వర్ధమాన దేశాల్లో 120 ఔషధాలను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇజ్రాయెలీ వెల్లడించారు. ముఖ్యంగా భారత్, వర్ధమాన దేశాల్లో కంపెనీల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నాం. కంపెనీ వద్ద రూ.5,900 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. కంపెనీల కొనుగోలుకు వీటిని వినియోగిస్తామని ఇజ్రాయెలీ తెలిపారు.

# మార్కెట్లో భారీ కుదుపు

## కీలక మద్దతు స్థాయిల దిగువకు సూచీలు

## రూ.17.78 లక్షల కోట్ల సంపద ఆవిరి



ముంబై: ఆగ్నేయాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఈక్విటీ మార్కెట్లో బేర్ విశృంఖల విహారం చేస్తోంది. ప్రపంచ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో పాటు ఆటో, ఫైనాన్షియల్, ఎనర్జీ రంగాల షేర్లలో భారీ అమ్మకాలతో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కీలక మద్దతు స్థాయిల కన్నా దిగువకు జారిపోయాయి. ఇన్వెస్టర్లు భీతావహులై సాగిస్తున్న అమ్మకాల జోరుతో వరుసగా ఆరో రోజూ నష్టాల పాలైన సెన్సెక్స్ 900.91 పాయింట్ల నష్టంతో 63,148.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 264.90 పాయింట్ల నష్టంతో కీలక మానసిక అవధి 19000 కన్నా దిగువన 18,857.25 వద్ద ముగిసింది.

### రూ.17.78 లక్షల కోట్లు నష్టం

గత ఆరు సెషన్లలో బీఎస్ఈలో లిస్టింగ్ అయిన కంపెనీల మార్కెట్ విలువ రూ.17,77,622.41 కోట్లు దిగజారి రూ.3,06,04,802.72 కోట్లకు పడిపోయింది.

### పెట్టుబడులకు మంచి అవకాశం

ప్రస్తుత అంతర్జాతీయ అస్థిరతలు చూస్తుంటే ఈక్విటీ మార్కెట్లలో భారీ ఆటుపోట్లు సమీప భవిష్యత్తులో కొనసాగే అవకాశం ఉన్నదని మోతీలాల్ ఓస్వాల్ రిటైల్ రీసెర్చ్ విభాగం హెడ్ సిద్ధార్థ ఖేమ్కా అన్నారు. అయితే దీర్ఘకాలిక దృక్పథంతో తక్కువ ధరల్లో నాణ్యమైన స్టాక్‌ల కొనుగోలుకు ఇది చక్కని అవకాశమని ఆయన సూచించారు. ప్రస్తుతం ఈక్విటీల విలువలు అత్యంత సౌకర్యవంతంగా ఉన్నాయని, మంచి కంపెనీలకు నిలకడ పురోగతి అవకాశాలుంటాయని ఆయన అన్నారు.

### హెూనాసా షేరు ధర శ్రేణి రూ.308-324

ఎఫ్ఎంసీజీ బ్రాండ్ మామాఎర్త్ మాతృసంస్థ హెూనాసా కన్స్యూమర్ త్వరలో జారీ చేయనున్న ఐపీఓలో ధర శ్రేణిని రూ.308-324గా ప్రకటించింది. గరిష్ఠ ధరలో రూ.1701.44 కోట్ల నిధులు సమకూరతాయని అంచనా. ఈ ఇష్యూ వచ్చే మంగళవారం ప్రారంభమై గురువారం ముగుస్తుంది.



# పసిడి దూకుడు.. తులం ఎంతంటే..!?

## అంతర్జాతీయ మార్కెట్లో 2,000 డాలర్ల ఎగువకు..

## ఇజ్రాయెల్- హమాస్ వార్ ఎఫెక్ట్

బంగారం, వెండి ధరలు మరింత ఎగబాకాయి. 10 గ్రాముల పసిడి రూ.62,000 మార్క్‌ను దాటింది. హమాస్ గ్రూప్- ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయంగా విలువైన లోహాలకు డిమాండ్ పెరగడమే ఇందుకు కారణం. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం ధర శనివారం రూ.650 పెరిగి రూ.62,620కి చేరుకుంది.. 22 క్యారెట్ల రేటు రూ.590 ఎగబాకి రూ.57,400 పలికింది. కాగా, కిలో వెండి రేటు మాత్రం యథాతథంగా రూ.77,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర మళ్లీ 2,000 డాలర్ల మైలురాయిని అధిగమించింది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసేసరికి, ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ 0.95 శాతం పెరిగి 2,016.30 డాలర్లు పలకగా.. సిల్వర్ 23.24 డాలర్ల వద్ద క్లోజైంది. ప్రస్తుతం దేశంలో పండగ సీజన్ కొనసాగుతోంది. ఈ తరుణంలో ధరలు ఒక్కసారిగా ఎగబాకడం, వచ్చే వారంలో మరింత పెరిగే అవకాశాలుండటం దీపావళికి నగల కొనుగోళ్లపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని వర్తకులు వాపోతున్నారు.

### మరింత పైకే..?

ఇంటర్నేషనల్ మార్కెట్లో వరుసగా మూడు వారాలుగా బంగారం, వెండి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నెల 7న ఇజ్రాయెల్- హమాస్ గ్రూప్ మధ్య యుద్ధం ప్రారంభం అయినప్పటి నుంచి పసిడి ధర 140 డాలర్లకు (8 శాతం) పైగా పెరిగింది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారం, వెండికి డిమాండ్ మరింత పెరగవచ్చని బులియన్ విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికన్ సెంట్రల్ బ్యాంకైన ఫెడరల్ రిజర్వ్ వచ్చే వారంలో (ఈ నెల 31, వచ్చే నెల 1) నిర్వహించనున్న ద్రవ్యపరపతి విధాన సమీక్షపైనా ఇన్వెస్టర్లు ప్రధానంగా దృష్టి సారించనున్నారని, వడ్డీ రేట్లపై ఫెడ్ రిజర్వ్ తీసుకోబోయే నిర్ణయం బులియన్ రేట్లపైనా ప్రభావం చూపనుందన్నారు. అయితే, ఈసారి వడ్డీ రేట్లను యథాతథం గా కొనసాగించేందుకే అధిక అవకాశాలున్నాయని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మార్కెట్ టెక్నికల్స్ విషయానికొస్తే, ఔన్స్ గోల్డ్ ఇప్పటికే గత నిరోధ స్థాయి 2,009 డాలర్ల ఎగువన ముగిసింది. ఇది బుల్లిష్ ట్రెండ్‌కు సంకేతమని.. యుద్ధం మరింత తీవ్రమైతే, గోల్డ్ రేటు తదుపరి నిరోధ స్థాయితో పాటు ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 2,085-2,090 డాలర్ల వరకు ఎగబాకే అవకాశాల్లేకపోలేవని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ హెడ్ రవీందర్ రావు అన్నారు. అదే గనుక జరిగితే, దేశీయంగా 10 గ్రాముల బంగారం రూ.65,000 దాటవచ్చని బులియన్ వర్గాలంటున్నాయి.

# రూ.2.55 లక్షల కోట్లకు స్థూల ఆదాయం

## మళ్లీ పుంజుకున్న ఓ2సీ వ్యాపారం

## రిటైల్ విభాగంలో కొనసాగిన జోరు




న్యూఢిల్లీ: దేశంలో అత్యంత విలువైన కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) శుక్రవారం ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) లో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) ఆర్ఐఎల్ ఏకీకృత నికర లాభం రూ.17,394 కోట్లకు (ఒక్కో షేరుకు రూ.25.71) చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ.13,656 కోట్ల (ఒక్కో షేరుకు రూ.19.92) లాభంతో పోలిస్తే 27.3 శాతం వృద్ధిని కనబర్చింది. అంతేకాదు, జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో గడించిన రూ.16,011 కోట్ల లాభాన్ని సైతం మించింది. కంపెనీ ఆయిల్ అండ్ గ్యాస్ వ్యాపారం తిరిగి పుంజుకోవడంతో పాటు రిటైల్ వ్యాపార విభాగం ఆకర్షణీయ వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు దోహదపడింది. కాగా, ఈ క్యూ2లో కంపెనీ స్థూల ఆదాయం మాత్రం స్వల్పంగా పెరిగి రూ.2.55 లక్షల కోట్లుగా నమోదైంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి రాబడి రూ.2.53 లక్షల కోట్లుగా ఉంది. గడిచిన మూడు నెలల్లో ఫైనాన్స్ ఖర్చులు 26 శాతం పెరిగి రూ.5,731 కోట్లకు ఎగబాకగా.. తరుగుదల వ్యయాలు 30 శాతం పెరిగి రూ.12,585 కోట్లుగా నమోదైంది. ఇకపోతే, సమీక్షా కాలానికి పన్నులు, వడ్డీ చెల్లింపులు, తరుగుదల మినహాయించే ముందు లాభం (ఎబిటా) 30 శాతం ఎగబాకి రూ.44,867 కోట్లకు పెరిగింది.

ఓ2సీ: ఆయిల్ రిఫైనింగ్, పెట్రో కెమికల్స్ (ఓ2సీ) వ్యాపార విభాగ ఎబిటా 36 శాతం వృద్ధితో రూ.16,281 కోట్లకు పెరిగింది. ఇంధన, పీవీసీ మార్జిన్లు ఇందుకు దన్నుగా నిలిచాయి. ఈ విభాగ ఆదాయం 7.3 శాతం పెరిగి రూ.1,47,988 కోట్లకు చేరుకుంది.

ఆయిల్ అండ్ గ్యాస్: ఈ విభాగ ఎబిటా 50.3 శాతం వృద్ధితో రూ.4,766 కోట్లకు చేరుకోగా.. రెవెన్యూ 71.8 శాతం ఎగబాకి రూ.6,620 కోట్లుగా నమోదైంది. ఎంజే క్షేత్రం నుంచి అధిక ఆయిల్ అండ్ గ్యాస్ ఉత్పత్తితో పాటు కేజీ-డీ6 బ్లాక్ నుంచి ఉత్పత్తి చేసిన సహజవాయువుకు గతంలో కంటే 6 శాతం అధిక ధర లభించడం ఇందుకు దోహదపడింది.


రిలయన్స్ రిటైల్: చిల్లర వర్తక విభాగమైన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌వీఎల్) నికర లాభం 21 శాతం వృద్ధి చెంది రూ.2,790 కోట్లుగా, ఎబిటా 32.2 శాతం పెరిగి రూ.5,820 కోట్లుగా నమోదైంది. స్థూల ఆదాయం 18.8 శాతం ఎగబాకి రూ.77,148 కోట్లకు చేరుకుంది. అన్ని ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, కిరాణా, ఈ-కామర్స్, ఎలక్ట్రానిక్స్ కన్స్యూమర్ ఇలా అన్ని వ్యాపారాలు బలమైన వృద్ధి కనబర్చడం ఇందుకు దోహదపడిందని కంపెనీ తెలిపింది. గడిచిన త్రైమాసికంలో కొత్తగా 471 రిటైల్ స్టోర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, దాంతో మొత్తం స్టోర్లు 18,650కి చేరాయని కంపెనీ పేర్కొంది.

రిలయన్స్ జియో: సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఆర్ఐఎల్ టెలికాం సేవల విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 12 శాతం పెరిగి రూ.5,058 కోట్లకు చేరుకుంది. అయినప్పటికీ, గడిచిన 7 త్రైమాసికాల్లో ఈ విభాగ లాభంలో ఇదే అత్యల్ప వృద్ధి కావడం గమనార్హం. కాగా, గడిచిన మూడు నెలలకు రిలయన్స్ జియో ఆదాయం 9.8 శాతం వృద్ధితో రూ.24,750 కోట్లకు ఎగబాకింది. ఒక్కో వినియోగదారు నుంచి సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) రూ.181.7గా నమోదైంది. గడిచిన మూడు నెలల్లో వినియోగదారుల సంఖ్య మరో 1.12 కోట్లు పెరిగి మొత్తం 45.97 కోట్లకు చేరుకుంది. రిలయన్స్ జియో సహా అన్ని డిజిటల్ సేవల విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ క్యూ2 లాభం వార్షిక ప్రాతిపదికన 12 శాతం వృద్ధితో రూ.5,297 కోట్లకు చేరుకోగా.. స్థూల ఆదాయం 10.6 శాతం పెరిగి రూ.31,537 కోట్లకు ఎగబాకింది.

# మాటలంటే మాటలా!




మాటలదేముంది మాటలే కదా అని తేలికగా తీసిపారేయలేము. మాటలు కేవలం మాటలే కావచ్చు గాని, మాటలంటే మాటలు కాదు. లోకంలో మాటలు నేర్చిన జీవులు మనుషులే! తాము నేర్చిన మాటలను ఊసుపోక శుక పికాదులకు నేర్పించిన ఘనత కూడా మనుషులకే దక్కుతుంది గాని, అది వేరే విషయం. మాటల మహిమను వర్ణించాలంటే మాటలు చాలవు. మాటకారులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఇట్టే నెట్టుకొచ్చేయగలరు. అసాధ్యమనుకున్న పనులను చిటికెలో చక్కబెట్టగలరు. మాటకారులైన దౌత్యవేత్తలు మాటలతో యుద్ధాలను కూడా నివారించగలరు. మాటల మహత్తును ఒక పూర్వకవి ఇలా వర్ణించాడు: 'మాటల చేత దేవతలు మన్నన జేసి వరంబు లిత్తురా/ మాటల చేత భూపతులు మన్నన జేసి పురంబు లిత్తురా/ మాటల చేత మానినులు మన్నన జేసి మనంబు లిత్తురా/ మాటలు నేర్వకున్న నవమానము, న్యూనము, మానభంగమున్'. చక్కగా మాట్లాడటం చేతనైతే దేవతలనుబీ భూపతులనుబీ మానినులను సైతం మెప్పించి, వారి ద్వారా కోరిన ప్రయోజనాలు పొందడం సాధ్యమవుతుంది. సక్రమంగా మాట్లాడటం చేతగాకుంటే చీవాట్లు, శిక్షలు తప్పకపోవచ్చు. నలుగురిలోనూ నవ్వుల పాలయ్యే పరిస్థితులు కూడా తప్పకపోవచ్చు. మాటకారితనానికి మారుపేరుగా వెలిగిన మహానుభావులు చరిత్రలో చాలామంది ఉన్నారు. అక్బర్ ఆస్థానంలోని బీర్బల్, శ్రీకృష్ణదేవరాయల వారి ఆస్థానంలోని తెనాలి రామకృష్ణుడు వంటి వారు ఆ కోవలోకే వస్తారు. వారి మాటకారితనాన్ని ఇప్పటికీ జనాలు కథలు కథలుగా చెప్పుకుంటూనే ఉన్నారు. కొందరు ముక్తసరిగా మాట్లాడతారు. కొందరు ఆచి తూచి తూకం వేసినట్లుగా మాట్లాడతారు. కొందరు గలగలా ధారాళంగా మాట్లాడతారు. కొందరు రసజ్ఞులు సరసంగా మాట్లాడతారు. రసజ్ఞత బొత్తిగాలేని కొందరు విరసంగా మాట్లాడతారు. కొందరు నిష్ఠురంగా మాట్లాడతారు. 'నరుడు మదిలో దొంగ/ నాల్క బూతులబుంగ/ కడుగజాలదు గంగ' అన్నారు ఆరుద్ర. అదేం కర్మమోగాని కొందరు నోరు తెరిస్తే చాలు, బూతులతో మోత మోయిస్తారు. ఇటీవలి రాజకీయాల్లో ఇలాంటివారి వాగ్ధాటి విపరీతంగా మార్మోగుతోంది. కొందరు మాటలతోనే కోటలు కట్టేస్తుంటారు కొందరి మాటలు కోటలు దాటేస్తుంటాయి. అలాంటివారు రాజకీయాల్లో అమోఘంగా రాణిస్తుంటారు. 'ఏదైనా సభలో ఆశువుగా మాట్లాడటానికి ముందు నేను కనీసం మూడువారాల పాటు సాధన చేస్తాను' అని చెప్పుకున్న మార్క్ ట్వేన్ మన రాజకీయ నాయక దిగ్గజాల ముందు ఎంతటి అర్భకుడో కదా పాపం! మన రాజకీయ నాయకులు అంత శ్రమ లేకుండానే, ఎంత పెద్ద బహిరంగ సభలోనైనా గంటల కొద్దీ ఏకధాటిగా ప్రసంగించగలరు. రాజకీయరంగంలోనే కాదు, సాహితీ రంగంలోనూ, ఆధ్యాత్మిక ప్రవచన రంగంలోనూ ఇలాంటి అనర్గళ వాక్ప్రతిభాసంపన్నులు తారసపడుతుంటారు. మాటలు రకరకాలు. మనుషుల్లో ఎన్ని రకాలో మాటలు కూడా అన్ని రకాలు. హితవైన మాటలు, మధురమైన మాటలు, కల్లబొల్లి మాటలు, సరళమైన మాటలు, పరుషమైన మాటలు, దుందుడుకు మాటలు, ముతక మాటలు, నాజూకు మాటలు, చమత్కారం మాటలు, వెటకారం మాటలు%--% చెప్పుకుంటూ పోతే జాబితా చేంతాడంతవుతుంది. మనది ప్రజాస్వామ్యం. అందువల్ల మనకు మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంది. మన రాజ్యాంగం ప్రకారం 'వాక్స్వాతంత్ర్యం' మన ప్రాథమిక హక్కుల్లో ఒకటి. దురదృష్టవశాత్తు జనాలు అతిగా దుర్వినియోగం చేసుకునే హక్కు కూడా ఇదే! 'ప్రజలు వాక్స్వాతంత్ర్యాన్ని ఎందుకు కోరుకుంటారంటే, దాన్ని ఆలోచనా స్వాతంత్ర్యానికి ప్రత్యామ్నాయంగా భావిస్తారు. ఆలోచనా స్వాతంత్ర్యాన్ని దాదాపుగా వారు ఎప్పుడూ ఉపయోగించుకోరు' అని డేనిష్ కవి, తత్త్వవేత్త సోరెన్ కీర్కెగార్డ్ వాక్స్వాతంత్ర్యాభిలాష వెనుకనున్న మతలబును రెండు శతాబ్దాల కిందటే తేటతెల్లం చేసేశాడు. మాటలు నోటి ద్వారా వెలువడతాయి. అంతమాత్రాన మాట్లాడటానికి నోరు మాత్రమే ఉంటే సరిపోదు. మాట్లాడటానికి ఆలోచన అవసరం. అనాలోచితంగా మాట్లాడే మాటలు ఒక్కోసారి చిక్కుల్లోకి నెడతాయి. 'వివేకవంతులు తమ మాటలను ఆలోచనలతో జల్లెడ పడతారు' అన్నాడు బుద్ధుడు. కాకపోతే సమాజంలో వివేకవంతుల సంఖ్య ఎప్పుడూ పరిమితమే! అరకొర జ్ఞానంతో అల్లాడే వాక్శూరులు వినేవాళ్లను వెర్రిగొర్రెల్లా లెక్కగట్టి చేటభారతాలు చెప్పుకుంటూ పోతారు. వారి వాక్స్వాతంత్ర్యాన్ని ఎవరూ హరించలేరు గాని, అమెరికా మాజీ ప్రధాన న్యాయమూర్తి వారెన్ ఇ బర్గర్ అన్నట్లుగా 'వాక్స్వాతంత్ర్యంలో శ్రవణ స్వాతంత్ర్యం కూడా మిళితమై ఉంటుంది' అనే వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పుడే వాక్స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతాం. మనకు బహుభాషా పరిజ్ఞానం ఉంటే ఉండవచ్చుబీ అపారమైన పదసంపద ఉండవచ్చుబీ అనర్గళ వాగ్ధార ఉండవచ్చు. అంతమాత్రాన అనాలోచితంగా నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతూ పోతే శృంగభంగం తప్పదు. అసలే ఇది మనోభావాల కాలం. ఏ మాట ఎలాంటి విపరిణామాలకు దారితీస్తుందో అనేదానిపై కనీసమైన అంచనా మాట్లాడే ముందే ఉండాలి. ఎంతటి భాషా వేత్తలయినా మాటలను ఆచి తూచి ఉపయోగించాలి. మాటల గురించి ఇన్ని మాటలు ఎందుకంటే, 'ఆది నుంచి ఆకాశం మూగది/ అనాదిగా తల్లి ధరణి మూగది/ నడుమ వచ్చి ఉరుముతాయి మబ్బులు/ నడమంత్రపు మనుషులకే మాటలు%--% ఇన్ని మాటలు' అని సెలవిచ్చారు వేటూరి. అదీ సంగతి. మరి మాటలంటే మాటలా!



# చైనా కొత్త ఎత్తులు

ప్రపంచమంతా కొత్తగా రాజుకున్న ఇజ్రాయెల్ – గాజా లడాయిపై దృష్టి కేంద్రీకరిస్తున్న తరుణంలో చడీచప్పుడూ లేకుండా చైనా పావులు కదిపింది. మన సన్నిహిత దేశాలైన భూటాన్, శ్రీలంకలతో ఒప్పందాలు కుదుర్చుకుని మనల్ని ఇరకాటంలో పడేసింది. చైనాలో పర్యటించిన భూటాన్ విదేశాంగమంత్రి తాండీ దోర్జీతో చైనా ఉప విదేశాంగమంత్రి సన్ వీ డాంగ్ సంప్రదింపులు జరిపి ఇరుదేశాల సరిహద్దు వివాదాన్నీ పరిష్కరించుకోవటానికి ఉమ్మడి సాంకేతిక నిపుణుల బృందం ఏర్పాటుకు అవగాహన కుదుర్చుకున్నారు. రెండు దేశాల మధ్యా దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసు కోవాలని కూడా నిర్ణయించుకున్నారు. అటు శ్రీలంక అధ్యక్షుడు విక్రమసింఘే కూడా చైనా సందర్శించి ఆ దేశం తలపెట్టిన బృహత్తర ప్రాజెక్టు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో తమ దేశం పాలుపంచుకుంటుందని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై త్వరలో సంతకాలవుతాయని సంయుక్త ప్రకటనలో తెలిపారు. భూటాన్, శ్రీలంక రెండూ సార్వభౌమాధి కారం వున్న దేశాలు. తమ ప్రయోజనాలకు తగినట్టు అవి నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ ఆ ఒప్పందాల పర్యవసానాలు భారత్ భద్రతతో ముడిపడివుండటం మనల్ని కలవరపరిచే అంశం. శ్రీలంక మాటెలావున్నా భూటాన్‌తో మనకు ప్రత్యేక అనుబంధం వుంది. 2007 వరకూ భూటాన్‌తో వున్న స్నేహ ఒడంబడిక ప్రకారం మన దేశం ఆమోదించిన 21 దేశాలతో మాత్రమే అది దౌత్య సంబంధాలు ఏర్పర్చుకునేది. యూపీఏ హయాంలో ఈ ఒప్పందం గడువు ముగిసినా మన దేశం చొరవ తీసుకోకపోవటం, ఈలోగా ఆ ఒప్పందం కింద భూటాన్‌కి అప్పటివరకూ ఇచ్చే సబ్సిడీలు ఆగిపోవటం సమస్యలకు దారితీసింది. ఆ దేశంలో ఒక్కసారిగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పోయాయి. వాస్తవానికి భూటాన్ ఉత్తర సరిహద్దులో వున్న చంబీలోయ ప్రాంతాన్ని తమకు ధారాదత్తం చేయమని చైనా కోరినా అది భారత్ భద్రతకు సమస్యలు తెచ్చిపెడుతుందన్న ఏకైక కారణంతో భూటాన్ తిరస్కరించింది. 2005లో భూటాన్ రాజు ఐచ్ఛికంగా రాచరిక ఆధిప త్యాన్ని వదులుకుని రాజ్యాంగబద్ధ పాలనకు బాటలు పరిచారు. అటు తర్వాత నుంచి భూటాన్ ఆలోచన మారింది. దేశానికి గరిష్ఠంగా మేలు చేసే విదేశాంగ విధానం అనుసరించాలన్న అభి ప్రాయం బలపడింది. అలాగని 2017లో డోక్లామ్‌లో చైనాతో వివాదం తలెత్తినప్పుడు భూటాన్ మన సాయమే తీసుకుంది. అయితే మన దేశం మరింత సాన్నిహిత్యంగా మెలిగివుంటే అది చైనా వైపు చూసేది కాదు. డోక్లామ్‌కు దగ్గరలో చైనా భూగర్భ గిడ్డంగుల్ని నిర్మిస్తోందని అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ మన దేశాన్ని నిరుడు హెచ్చరించింది. అలాగే అక్కడికి సమీపంలో ఒకటి రెండు గ్రామాలను సృష్టించి ప్రజలను తరలించిందన్న వార్తలొచ్చాయి. డోక్లామ్ ప్రాంతం భారత్%--% భూటాన్%--% చైనా సరిహద్దుల కూడలి. అలాంటిచోట చైనా రోడ్డు నిర్మాణానికి పూనుకోవటం వల్ల 2017లో వివాదం తలెత్తింది. మన దేశం గట్టిగా అభ్యంతరాలు తెలపటంతో చైనా వెనక్కు తగ్గింది. కానీ ఆనాటి నుంచీ భూటాన్‌ను బుజ్జగించే ప్రయత్నాలు అది చేస్తూనేవుంది. ఒకపక్క మనతో వాస్తవాధీన రేఖ వద్ద ఏర్పడ్డ వివాదాల పరిష్కారానికి ఏ మాత్రం సిద్ధపడకుండా, చర్చల పేరుతో కాలయాపన భూటాన్‌తో మాత్రం సన్నిహితం కావటానికి చైనా ప్రయత్నించటంలోని ఉద్దేశాలు గ్రహించటం పెద్ద కష్టం కాదు. ఇటు శ్రీలంక సైతం మన అభ్యంతరాలను బేఖాతరు చేసి బీఆర్ఐ ప్రాజెక్టులో పాలుపంచు కునేందుకే నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరు పక్షాలూ అంగీకరించాయి. హిందూ మహా సముద్ర ప్రాంతంలో మనల్ని దెబ్బతీసేందుకు మనకు సన్నిహితంగా వుండే దేశాలను రుణాలతో, భారీ ప్రాజెక్టులతో తనవైపు తిప్పుకునే చైనా ప్రయ త్నాలు ఈనాటివి కాదు. భారీ నౌకాశ్రయాలు, రహదారులు, విమానాశ్రయాలు నిర్మించేందుకు తమ ఎగ్జిమ్ బ్యాంకు ద్వారా చైనా అందించిన రుణాలు లంకను కుంగదీశాయి. విదేశీ మారకద్రవ్యం నిల్వలు చూస్తుండగానే అడుగంటాయి. దేశ ఆర్థిక వ్యవస్థ గుల్లయింది. ధరలు పెరిగిపోవటం, నిత్యావసరాల కొరత ఏర్పడటం పర్యవసానంగా నిరుడు తీవ్ర నిరసనలు పెల్లుబికి రాజపక్స సోద రులు, వారి కుటుంబసభ్యులు దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో మన దేశం శ్రీలంకకు తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకుంది. బీఆర్ఐ ప్రాజెక్టుకు అంగీకరించి, చైనా ఇస్తున్న రుణాలకు ఆమోదముద్ర వేస్తే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందని ఈనెల 11న కొలంబోలో జరిగిన హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల సదస్సు సందర్భంగా మన విదేశాంగమంత్రి జైశంకర్ హెచ్చరించారు. నిరుడు దేశంలో సంక్షోభం తలెత్తినప్పుడు అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఆస్ట్రేలియా తదితర 20 దేశాలున్న పారిస్ క్లబ్‌తో పాటు మన దేశం కూడా శ్రీలంకకు ఒక షరతు పెట్టింది. రుణాల చెల్లింపులో ఒకే విధమైన నిబంధనలు అనుసరించాలని, ద్వైపాక్షిక ఒప్పందం పేరుతో ఎవరికీ వెసులు బాటు ఇవ్వరాదని తెలిపాయి. అయినా చైనా విషయంలో అందుకు భిన్నమైన మార్గాన్ని శ్రీలంక ఎంచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశం జాగ్రత్తగా అడుగులేయాలి. మన వ్యూహాత్మక ప్రయోజనాలను దెబ్బతీసే రీతిలో చైనాతో ఒప్పందాలు కుదుర్చుకొనరాదని శ్రీలంక, భూటాన్‌లకు నచ్చజెప్పాలి. ఏ కారణాలు వారిని చైనా వైపు మొగ్గు చూపేందుకు దారితీస్తున్నాయో గ్రహించి మనవైపు ఏమైనా లోటుపాట్లుంటే సరిదిద్దుకోవాలి. సకాలంలో సరైన కార్యాచరణకు పూనుకుంటే మనకు సానుకూల వాతావరణం ఏర్పడటం పెద్ద కష్టం కాదు.

# ఖతార్ 'మరణ' మృదంగం!



గల్ఫ్ దేశాల్లో పనిచేయటం కత్తిమీది సాము. అక్కడ అమలయ్యే చట్టాలు, న్యాయవ్యవస్థ తీరు తెన్నులు భిన్నమైనవి. కనుక ఉపాధి కోసం వెళ్లినవారు ఎంతో జాగురూకతతో వుంటారు. అందువల్లే ఆ దేశాల్లో ఒకటైన ఖతార్‌లో అల్ దహ్రా గ్లోబల్ అనే ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న మన నావికాదళ మాజీ అధికారులు ఎనిమిది మంది గూఢచర్యం ఆరోపణల సాలెగూటిలో చిక్కుకోవటం, అక్కడి న్యాయస్థానం గురువారం వారికి మరణదండన విధించటం అందరినీ కలవరపెట్టింది. వాస్తవానికి గూఢచర్యం ఆరోపణలున్నాయని మీడియాలో కథనాలు రావటం మినహా అధికారికంగా ఖతార్ ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఖతార్‌తో నిరుడు ఆగస్టు నుంచి సంప్రదింపులు జరుపుతూ, వారి విడుదలకు కృషి చేస్తున్న మన విదేశాంగ శాఖ కూడా ఏమీ చెప్పలేదు. న్యాయస్థానంలో విచారణ సరేసరి. అంతా గోప్యంగా ముగిసిపోయింది. మరణశిక్ష పడినవారు సాధారణ వ్యక్తులు కాదు. మన నావికాదళంలో పనిచేసినన్నాళ్లూ తమ సత్తా చాటినవారు. వీరిలో తెలుగువారైన సుగుణాకర్ పాకాల కమాండర్ స్థాయిలో పనిచేసి రిటైరయ్యారు. తన సర్వీసు కాలంలో రెండుసార్లు నావికాదళ నౌక ఐఎన్ఎస్ తరంగిణిపై ఒంటరిగా వెళ్లి భూమధ్య రేఖప్రాంతంలో అట్లాంటిక్, పసిఫిక్ మహా సము ద్రాలను దాటివచ్చినవారు. ఇతరులు కూడా నావికాదళ విభాగాల్లో నిపుణులు, లబ్ధ ప్రతిష్టులు. ఒక సందర్భంలో అందరినీ స్వదేశం వెళ్లేందుకు సిద్ధంగా వుండమని చెప్పిన ఖతార్ అధికారులు అంత లోనే నిర్ణయం మార్చుకున్నారని అంటున్నారు. వీరు పని చేసిన అల్ దహ్రా గ్లోబల్ సంస్థ నిర్వాహకులను కూడా అరెస్టు చేసిన ఖతార్ అధికారులు రెండు నెలలకే వారిపై ఎలాంటి విచారణ లేకుండా విడుదల చేశారు. మరి భారతీయుల విషయంలో ఈ వివక్ష ఎందుకో అర్థం కాని విషయం. ఇటలీ నుంచి ఖతార్ సమకూర్చుకున్న యు 212 జలాంతర్గామిపై ఆ దేశ నావికాదళ సిబ్బందికి శిక్షణ ఇచ్చే పనిలో ఉన్నప్పుడు హఠాత్తుగా వీరిని అరెస్టు చేశారంటున్నారు. ఆ జలాంత ర్గామి సాంకేతిక వివరాలను ఇజ్రాయెల్‌కు చేరేశారన్నది ప్రధాన అభియోగమని చెబుతున్నారు. నేరారోపణలు ఎదుర్కొన్నవారికి న్యాయసహాయం లభించిందా... అసలు వారిపై వున్న ఆరో పణలు ఏమిటన్నది వెల్లడి కాలేదు. కనీసం కుటుంబ సభ్యులకైనా ఆ వివరాలు అందించారా లేదా అన్నది అనుమానమే. సాధారణంగా గూఢచర్యం కేసుల్లో ప్రభుత్వాలు ఎక్కడలేని గోప్యతా పాటి స్తాయి. ఇందువల్ల అటు ముద్దాయిలకు అన్యాయం జరగటంతోపాటు ఆ దేశానికి కూడా అంత ర్జాతీయంగా చెడ్డపేరొస్తుంది. ఖతార్‌కు ఈ విషయాలు తెలిసేవుండాలి. ఖతార్‌తో వున్న ద్వైపాక్షిక సంబంధాలను వినియోగించుకుని వీరందరి విడుదలకూ మన దేశం చేసిన ప్రయత్నాలను ఆ దేశం వమ్ముచేసింది. అక్కడి మీడియా సంస్థలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టు ఈ కేసు లొసుగులను ఎత్తి చూపుతూ రాసిన కథనం తమ జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్నదని ఆగ్రహించి ఆమెను సైతం అరెస్టు చేయటానికి ఖతార్ అధికారులు ప్రయత్నించారని ఒక ఆంగ్ల దినపత్రికలో ఇటీవలే కథనం వెలువడింది. దీనిపై ముందుగా ఉప్పందటంతో ఆ జర్నలిస్టు, అక్కడ వేరే ఉద్యోగం చేస్తున్న ఆమె భర్త హుటాహుటీన ఆ దేశం విడిచి భారత్ వచ్చారని ఆ కథనం తెలిపింది. ఈ కేసుపై మొత్తంగా ఏడు వాయిదాల్లో విచారణ జరిగిందని చెబుతున్నారుగానీ, దాని తీరుతెన్నులెలా వున్నాయో జర్నలిస్టుకు ఎదురైన చేదు అనుభవమే తేటతెల్లం చేస్తోంది. ఆరోపణలొచ్చినంత మాత్రాన అన్నీ నిజమైపోవని ఖతార్‌కు తెలియదనుకోలేం. ఎందుకంటే ఆ దేశానికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయంటూ ఆరేళ్ల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) నుంచి దాన్ని సౌదీ అరేబియా సాగనంపింది. కానీ చివరికి మళ్లీ ఖతార్‌తో సంధి కుదుర్చుకోక తప్పలేదు. ఉగ్రవాదులుగా ముద్రపడిన తాలిబన్‌లకు ఆశ్రయం ఇచ్చి, వారితో అమె రికా చర్చలు జరిపేలా చేయటంలో ఖతార్ విజయం సాధించింది. ఇప్పుడు ఇజ్రాయెల్‌లో చొరబడి ఆ దేశ పౌరులను కాల్చిచంపి, అనేకమందిని బందీలుగా పట్టుకున్న హమాస్‌కు సైతం ఖతార్‌లో కార్యాలయం వుంది. ఖతార్ మధ్యవర్తిత్వంతోనే హమాస్ తీవ్రవాదులు బందీల్లో ఇద్దరు అమెరికన్ పౌరులను విడుదల చేశారు కూడా. వీటన్నిటినీ చూపి ఖతార్‌ను ఉగ్రవాద దేశంగా పరిగణించాల్సిన అవసరం లేదు. గల్ఫ్ దేశాల్లో ఖతార్ చూడటానికి చిన్న దేశమే కావొచ్చుగానీ, దానికుండే సహజ వనరులు అపారమైనవి. దాని తలసరి ఆదాయం చాలా ఎక్కువ. ఖతర్‌కూ, ఇరాన్‌కూ మధ్య సముద్ర జలాల్లో అపారమైన సహజవాయు నిక్షేపాలున్నాయి. అందుకే ఆ దేశంతో ఖతార్‌కు స్నేహ సంబంధాలున్నాయి. ఇతర గల్ఫ్ దేశాల తీరు ఇందుకు భిన్నం. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరణశిక్ష పడినవారికి 2015లో భారత్%--%ఖతార్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ఒక ఆశాకిరణం. దాని ప్రకారం యావజ్జీవ శిక్ష పడినవారిని స్వదేశంలో శిక్ష అనుభవించటానికి వీలుగా వెనక్కిపంపే వీలుంటుంది. ప్రస్తుతం మరణశిక్ష పడిన ఎనిమిదిమందీ ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకుంటే వారిని నిర్దోషులుగా విడుదల చేయొచ్చు. కనీసం దాన్ని యావజ్జీవ శిక్షగా మార్చే అవకాశం వుంటుంది. అదే గనుక జరిగితే 2015 ఒప్పందం కింద వీరిని భారత్ పంపే వీలుంటుంది. ఏదేమైనా ఈ వ్యవహారం మన దౌత్య నైపుణ్యానికి పెద్ద పరీక్ష. గత తొమ్మిది నెలలుగా తెరవెనక సాగించిన యత్నాలు పెద్దగా ఫలించలేదు. కనీసం ఇకముందైనా ఖతార్‌ను ఒప్పించటంలో, అది సహేతుకంగా వ్యవహరించేలా చేయటంలో మన ప్రభుత్వం విజయం సాధించాలని ఆశించాలి.

# గణాంకాలు చెప్పే నిజాలు!




సరైన ప్రాతిపదికలు ఎంచుకుని, శాస్త్రీయ విధానంలో నమూనాలు రూపొందించుకుని వాటి ఆధారంగా సర్వే చేయాలేగానీ గణాంకాలెప్పుడూ అబద్ధం చెప్పవు. అలాగే అవి అన్నిసార్లూ పాలకులను రంజింపజేయలేవు. అప్పుడప్పుడు మిశ్రమ ఫలితాలు కూడా తప్పకపోవచ్చు. వెల్లడైన అంశాల్లోని వాస్తవాలను గుర్తించి వాటిని సరిచేసేందుకు అవసరమైన విధానాలను రూపొందించగలిగితే స్థితిగతులు మెరుగుపడతాయి. మనను చిన్నబుచ్చటానికే, ప్రతిష్ఠ దెబ్బతీసేందుకే ఇలాంటి గణాంకాలు అందిస్తున్నారని కొట్టిపారేస్తే అందువల్ల ప్రయోజనం ఉండదు. తాజాగా 2023కి సంబంధించిన అంచనాలతో ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ) విడుదల చేసిన నివేదిక వెలువరించిన గణాంకాలు మనకు ఏక కాలంలో అటు సంతోషాన్నీ, ఇటు నిరాశనూ కూడా కలిగిస్తుండగా... ప్రపంచ బ్యాంకు నివేదిక ఓ విధంగా భయపెడుతోంది. ఓఈసీడీ నివేదిక ప్రకారం సంపన్న రాజ్యాలకు అంతక్రితం కన్నా 2021, 2022 సంవత్సరాల్లో వలసలు బాగా పెరిగాయి. ఇందుకు ఉక్రెయిన్ యుద్ధం చాలావరకూ దోహదపడి వుండొచ్చు. ఆ దేశం నుంచి పెద్ద సంఖ్యలో శరణార్థులు యూరోప్ దేశాలకు వలసపోయారు. అలాగే 2020లో ప్రతి దేశమూ సరిహద్దులు మూసి వేయటంతో వలసలు దాదాపుగా నిలిచిపోయాయి గనుక దాంతో పోలిస్తే వలసలు పెరిగి వుండొచ్చు. అయితే స్థూలంగా చూస్తే వలసలు పెరిగాయి. అదే సమయంలో ఆ వలసల్లో మహిళల శాతం కూడా పెరిగింది. నిరుడు మన దేశం నుంచే వలసలు అధికంగా వున్నాయని నివేదిక సారాంశం. ఉన్నత విద్యకోసం వెళ్లేవారిని మినహాయించి కేవలం ఉపాధి కోసం వెళుతున్నవారినే లెక్కేస్తే భారత్ నుంచి ఈసారి ఎక్కువమంది ఉద్యోగార్థులు వెళ్లారని ఆ నివేదిక వివరిస్తోంది. ఓఈసీడీలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలు సహా 38 సంపన్న దేశాలకు సభ్యత్వం వుంది. ఈ దేశాలకు 2021–22 మధ్య పదిలక్షల మంది వివిధ దేశాల నుంచి వలస రాగా అందులో 4.07 లక్షల మంది మన పౌరులు. ఉన్నత విద్య కోసం వెళ్లేవారిలో భారత్ రెండో స్థానంలో వుంది. మన దేశం నుంచి ఈ కేటగిరీలో 4.24 లక్షలమంది వుండగా, చైనా 8.85 లక్షలతో అగ్రభాగాన వుంది. అటు ఉపాధి కోసమైనా, ఇటు విద్యార్జన కోసమైనా అత్యధికులు ఎంచుకుంటున్నది అమెరికా, ఆస్ట్రే లియా, కెనడా దేశాలేనని నివేదిక వెల్లడిస్తోంది. ఈ వలసల గణాంకాలు గమనిస్తే అంతర్జాతీయంగా వుండే తీవ్ర పోటీని తట్టుకుని మన దేశం నుంచి ఎక్కువమంది ఉపాధి అవకాశాలను గెల్చు కుంటున్నారని తెలుస్తుంది. విదేశాలకు వెళ్లినవారు తమ కుటుంబాలకు పంపే నగదు నిరుడు బాగా పెరిగింది. ఆ ఏడాది 11,100 కోట్ల డాలర్లు భారత్‌కు విదేశాల నుంచి వచ్చిందని అంచనా. ఇది దేశ జీడీపీలో 3.3 శాతం. అంతేకాదు... ప్రపంచ దేశాలన్నిటిలో చాలా అధికం. ఈ నగదులో 36 శాతం అమెరికా, బ్రిటన్, సింగపూర్‌ల నుంచి వచ్చిందేనని గణాంకాలు చెబుతున్నాయి. దీన్నిబట్టే భారత్‌కూ, అభివృద్ధి చెందిన దేశాలకూ సంబంధ బాంధవ్యాలు ఎంత పెరిగాయో తెలుస్తున్నది. అటు విద్యారంగాన్ని గమనిస్తే ఉన్నత చదువుల కోసం పిల్లలను విదేశాలకు పంపే తల్లిదండ్రుల సంఖ్య పెరుగుతున్నదని అర్థమవుతుంది. ఈ విషయంలో లింగ వివక్ష కూడా తగ్గిందని ఓఈసీడీ నివేదిక వివరిస్తోంది. విదేశాల్లో చదువుకొనేందుకు వెళ్లేవారు అంతక్రితంతో పోలిస్తే రెట్టింపు పెరిగారని గణాంకాలు చెబుతున్నాయి. అంతర్జాతీయంగా ఉపాధి కోసమైనా, విద్య కోసమైనా వెళ్లేవారు పెర గటం మనవాళ్ల సత్తాను చాటుతోంది. ఎందుకంటే ప్రత్యేక నైపుణ్యాలుంటే తప్ప ఇదంతా సాధ్యం కాదు. అయితే ఇదే సమయంలో మన దేశంలో అటువంటి నిపుణులకు తగిన అవకాశాలు లేవన్న చేదు వాస్తవం వెల్లడవుతోంది. తగిన ఉపాధి, మంచి వేతనాలు లభించినప్పుడు వాటిని వదులు కుని ఎవరూ అయినవారికి దూరంగా పరాయి దేశాలకు వలస వెళ్లాలనుకోరు. వెళ్తున్నారంటే అలాంటివారికి తగిన ఉపాధి అవకాశాలు చూపలేకపోతున్నామని, మెరుగైన వేతనాలు ఇవ్వలేకపోతున్నా మని అర్థం. ఆ నైపుణ్యాలను మన దేశాభివృద్ధికి వినియోగించలేకపోతున్నామని, తగిన శ్రద్ధ పెట్ట డంలేదని గుర్తించాలి. ఈ సందర్భంలో ఈమధ్యే అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఇచ్చిన గణాంకాల ఆధారంగా రూపొందిన ప్రపంచ బ్యాంకు నివేదికను కూడా ప్రస్తావించుకోవాలి. నిరుడు మన ఇరుగుపొరుగు దేశాలతో పోలిస్తే భారత్‌లో నిరుద్యోగిత అధికంగా వున్నదని ఆ నివేదిక తెలిపింది. మన దేశ యువతలో నిరుద్యోగిత 23.22 శాతం వుంటే, పాకిస్తాన్ (11.3 శాతం),బంగ్లాదేశ్ (12.9 శాతం), ఆఖరికి భూటాన్ (14.4 శాతం)లతో మనకంటే దూరంగా వున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశం. విదేశాలకెళ్లేవారు పెరగటం గర్వపడాల్సిన విషయమేననటంలో సందేహం లేదు. ఉన్నత విద్యా రంగంలో చూస్తే మన దేశంలో చాలా స్వల్ప సంఖ్యలో ఉన్నత శ్రేణి విద్యాసంస్థలున్నాయి. అవి కూడా వివిధ అంశాల్లో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు దీటుగా నిలబడలేకపోతున్నాయి. బోధనారంగ నిపుణులు కూడా అంతే. వారికి ఉన్నత విద్యాసంస్థల్లో అవకాశాలు లభించి తగిన వేతనాలు లభిస్తే ఇక్కడే ఉంటారు. అందువల్ల మన పిల్లల స్థితిగతులు మరింత మెరుగుపడతాయి. విదేశాల్లో విశ్వవిద్యాలయాలు ఇక్కడివారిని ఆకర్షించి భారీ మొత్తంలో వేతనాలిస్తుంటే మన సంస్థలు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఉపాధి విషయంలోనూ అంతే. తయారీ రంగ పరిశ్రమలను పెంచగలిగితే, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు మరింత మెరుగ్గా చేయూతనందించగలిగితే వలస పోయేవారి మేధస్సు పూర్తిగా ఇక్కడే వినియోగపడుతుంది.



## సత్యం రాజేశ్ మా ఊరి పొలిమేర 2 నయా అప్‌డేట్ లుక్ వైరల్

సత్యం రాజేశ్ , కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం మా ఊరి పొలిమేర 2 . డాక్టర్ అనిల్ విశ్వనాథ్ డైరెక్షన్‌లో హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన పొలిమేర పార్టు 1కు కొనసాగింపుగా వస్తోంది. ఈ సినిమా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది సత్యం రాజేశ్ టీం. తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ బయటకు వచ్చింది. హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో రేపు సాయంత్రం 06:30 గంటలకు ఈవెంట్‌ను నిర్వహించనున్నట్టు తెలియజేశారు మేకర్స్. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. రిలీజ్ చేసిన నయా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. మా ఊరి పొలిమేర 2లో గెటప్ శీను, రాకేందు మౌళి, సాహిత్య దాసరి, రవివర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా రీసెంట్‌గా విడుదల చేసిన లాంఛ్ ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన రావడంతో.. సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇండియాలోనే ఎక్కువగా వీక్షించిన రెండో ట్రైలర్‌గా మా ఊరి పొలిమేర 2 అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. పల్లెటూరి నేపథ్యంలో చేతబడి (బ్లాక్ మ్యాజిక్) చుట్టూ తిరిగే కథాంశంతో సినిమా డబుల్ థ్రిల్ అందించబోతున్నట్టు టీజర్, ట్రైలర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. సమాజంలో జరిగే కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ సౌజన్యంతో శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరీ కృష్ణ నిర్మిస్తున్నారు. సీక్వెల్ పార్టును పాడేరు, కేరళ, ఉత్తరాఖండ్‌లో షూటింగ్ చేశారని ఇన్‌సైడ్ టాక్.

## కాబోయే వరుడు అలా ఉండాలట..!



పుష్కర కాలం క్రితం వచ్చిన 'అలా మొదలైంది' సినిమాతో తెలుగు చిత్రసీ మలోకి అడుగపెట్టింది ఈ మలయాళ బ్యూటీ. తొలి సినిమాతోనే తిరుగులేని పాపులారిటీ తెచ్చుకుంది. ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. ఆ మధ్య కాస్త డల్ అయినట్లు కనిపించినా.. 'భీమ్లానాయక్', 'తిరు' సినిమాలతో మళ్లీ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చేసింది. ఇటీవలే వచ్చిన కుమారి శ్రీమతితో ఓటీటీలోనూ అదరగొట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పెళ్లి విషయంలో తనకు స్థిరమైన అభిప్రాయాలు ఉన్నాయని, పెళ్లి అనేది సోషల్ అండ్ ఫైనాన్షియల్ సెక్యూరిటీతో ముడిపడి ఉన్న సెటప్ అని చెప్పింది. తనకు అలాంటి సెక్యూరిటీ అవసరం లేదని, ఎవరైనా దానికి మించి ఆలోచించేవాడు దొరికితే తప్పకుండా వివాహం చేసుకుంటానని స్పష్టం చేసింది. ఇక ఇటీవలే ఈ బ్యూటీ నటించిన కుమారి శ్రీమతి వెబ్ సిరీస్ రిలీజై మంచి ఆధరణ దక్కించుకుంది. ప్రైమ్‌లో రిలీజైన ఈ వెబ్ సిరీస్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఇక వెబ్ సిరీస్‌కు వచ్చిన రెస్పాన్స్ చూసి నిత్యా మాస్టర్ పీస్ అనే మరో వెబ్ సిరీస్ చేసింది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. దీనితో పాటుగా ప్రస్తుతం నిత్యా లైనప్‌లో రెండు సినిమాలున్నాయి.



## తలైవా 170 సెట్స్‌లో రజినీకాంత్, బిగ్ బీ..

తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి తలైవా 170 జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ డైరెక్ట్ చేస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా సెట్స్‌లో నుంచి ఓ ఫొటోను షేర్ చేసి.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. సూపర్ స్టార్, షెహన్ షా తలైవా 170 సెట్స్‌లో కలిస్తే.. షూటింగ్ స్పాట్‌లో రజినీకాంత్, అమితాబ్ బచ్చన్ స్టిల్‌ను షేర్ చేశారు. బిగ్ బీ ఫోన్‌లో చూస్తుంటే పక్కనే ఉన్న తలైవా నవ్వుతూ కనిపిస్తున్నాడు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. తలైవా 170 ముంబై షెడ్యూల్ పూర్తయింది. నెక్స్ట్ షెడ్యూల్ అప్‌డేట్ రావాల్సి ఉంది. ఈ మూవీలో గురు ఫేం రితికా సింగ్ ఈ చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రితికా సింగ్‌ను టీంలోకి స్వాగతం పలుకుతూ లైకా ప్రొడక్షన్స్ టీం రిలీజ్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి బాలీవుడ్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తలైవా 170 మూవీ 2024లో థియేటర్లలో సందడి చేయనుంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు లెజెండరీ యాక్టర్లను ఎలాంటి పాత్రల్లో చూపించబోతున్నాడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. రజినీకాంత్ మరోవైపు కూతురు ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ మరోవైపు స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తలైవా 171 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

## కన్నప్ప షూటింగ్‌లో ప్రమాదం.. మంచు విష్ణుకు తీవ్ర గాయాలు..!

టాలీవుడ్ హీరో మంచు విష్ణు కన్నప్ప షూటింగ్‌లో గాయపడ్డాడు. ప్రస్తుతం కన్నప్ప షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఈ మూవీ షూటింగ్ స్పాట్‌లో ఓ డ్రోన్ కెమెరా అదుపుతప్పి విష్ణు మీదకు రావడంతో ఆయన చేతికి గాయాలయ్యాయని సమాచారం. వెంటనే చిత్ర యూనిట్ అప్రమత్తమై విష్ణును ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారట. ఈ ఇన్సిడెంట్‌తో కన్నప్ప షూటింగ్‌కు కొన్ని రోజుల పాటు బ్రేకులు పడే చాన్స్ ఉంది. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహాభారతం టెలివిజన్ షోకు దర్శకత్వం వహించిన ముకేష్ కుమార్ సింగ్ రూపొందిస్తున్నాడు. సినిమా మొదలైనప్పుడు పెద్దగా అంచనాల్లేవు కానీ.. ప్రభాస్, నయనతార, మోహన్‌లాల్ ఇలా మేటి దిగ్గజాలంతా సినిమలో కీలకపాత్రలు చేస్తుండటంతో ఒక్క సారిగా ఎక్కడేలేని హైప్ వచ్చింది. ఇక ఈ సినిమా బడ్జెట్ వంద కోట్లకు పైమాటే అని తెలుస్తుంది. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమాను మోహన్‌బాబు నిర్మిస్తున్నాడు. పరచూరి గోపాలకృష్ణ, సాయిమాధవ్ బుర్ర, తోట ప్రసాద్ వంటి మేటి రచయితలు ఈ సినిమాకు పనిచేస్తున్నారు. విజువల్స్ పరంగానూ, టెక్నికల్ పరంగానూ ఈ సినిమాను హై స్టాండర్డ్స్‌లో రూపొందిస్తున్నారట. ఈ సినిమాలో భక్త కన్నప్ప గొప్పతాన్ని ఈ తరానికి చూపించబోతున్నారట. మణిశర్మ, స్టీఫెన్ దేవాసి వంటి స్టార్ క్రూ ఈ సినిమాలో భాగం కానుంది. వీలైనంత త్వరగా షూటింగ్‌ను పూర్తి చేసి ఆపై గ్రాఫిక్స్ కోసం ఎక్కువ టైమ్ కేటాయించాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తుంది.



## అహింసను థియేటర్లలో మిస్సయ్యారా ?.. అయితే గెట్ రెడీ



టాలీవుడ్ నిర్మాత సురేశ్ బాబు చిన్న కుమారుడు దగ్గుబాటి అభిరామ్ హీరోగా డెబ్యూ ఇచ్చిన ప్రాజెక్ట్ అహింస . తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో గీతికా తివారీ హీరోయిన్‌గా నటించింది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం జూన్ 2న ప్రేక్షకుల ముందుకొచ్చింది. అభిరామ్‌కు నటుడిగా మంచి మార్కులు పడ్డా.. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. కాగా ఈ సినిమాను థియేటర్లలో మిస్సయిన వారి కోసం టీవీ ప్రీమియర్ అప్‌డేట్ వచ్చేసింది. జెమినీ టీవీలో నవంబర్ 5న మధ్యాహ్నం 12 గంటలకు అహింస ప్రీమియర్ కానుంది. థియేటర్లలో విడుదలై నాలుగు నెలలవుతున్నా అహింస ఇప్పటివరకు ఏ ఓటీటీ ప్లాట్‌ఫాంలో అందుబాటులో లేకపోవడం గమనార్హం. లవ్ ట్రాక్‌తోపాటు ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్ తో సాగే ఈ చిత్రంలో రజత్ బేడి, రవి కాలే, కమల్ కామరాజు, మనోజ్ టైగర్, కల్పలత, దేవీ ప్రసాద్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. అహింస చిత్రాన్ని ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై పీ కిరణ్ తెరకెక్కించారు.

## కంగువ, జపాన్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే..



తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ యాక్టర్లలో టాప్ ప్లేస్‌లో ఉంటారు కోలీవుడ్ స్టార్ హీరోలు సూర్య కార్తీ. ఈ అన్నదమ్ములిద్దరూ కూల్‌గా, సింపుల్‌గా కనిపిస్తూ.. ప్రయోగాత్మక సినిమాలు చేయడంలో ఒకరితో ఒకరు పోటీపడుతూ ఎప్పటికప్పుడు అభిమానులను మెస్మరైజ్ చేస్తుంటారు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. ఫుల్ బిజీగా ఉన్న సూర్య, కార్తీ ఒక్క చోట చేరి సందడి చేశారని తెలిసిందే. కార్తీ నటిస్తోన్న జపాన్ ట్రైలర్ లాంఛింగ్ ఈవెంట్‌లో మెరిశాడు సూర్య. స్టేజీపై స్టైలిష్ లుక్‌లో కార్తీ, సూర్య సెల్ఫీ తీసుకున్నారు. ఈ సెల్ఫీ వీడియో ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇలా చాలా కాలం ఒకే ఫ్రేమ్‌లో సూర్య, కార్తీని చూసిన అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఈ వీడియోను, ఫొటోలను ఫ్యాన్స్ షేర్ల మీద షేర్లు చేస్తున్నాయి. రాజు మురుగన్ డైరెక్ట్ చేస్తున్న జపాన్ మూవీలో అనూ ఎమ్మాన్యుయేల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే జపాన్ ఫస్ట్ లుక్ పోస్టర్, ఇంట్రడక్షన్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. సూర్య టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . శివ దర్శకత్వంలో సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ రాబోతున్నట్టు సమాచారం. కంగువలో సూర్య వారియర్‌గా నయా అవతార్‌లో గూస్ బంప్స్ తెప్పిస్తున్నాడు. వారియర్.. లీడర్.. కింగ్.. సూర్య రాజసం ఉట్టిపడేలా గుర్రంపై వస్తున్న వారియర్ లుక్‌తో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు సూర్య.